**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:16 | మంగళవారం ఆగస్ట్ 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తెలంగాణపై ఏంటీ వివక్ష?

## గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. నన్ను అడ్డుకుంటారా?: సీఎం రేవంత్ రెడ్డి




- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ
- గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చారని వ్యాఖ్య
- ఇది తెలంగాణ ప్రజలకు అవమానం: రేవంత్
- కేంద్రం తీరుపై రాజకీయ వివక్ష ఆరోపణ
- పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించే కుట్ర: సీఎం
- అమెరికా పర్యటనకు అన్ని వివరాలు ఇచ్చామని వెల్లడి
- 'రాజకీయ కారణం' అంటే ఏమిటని ప్రశ్న
- డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు
- కేంద్ర నిర్ణయాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామని వెల్లడి
- తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని ఖండించాలని పిలుపు

హైదరాబాద్: వికసిత్ భారత్ లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 పేరిట పెట్టుబడుల ఆకర్షణకు తలపెట్టిన తన అమెరికా పర్యటనను కేంద్రం అడ్డుకోవడంపై సీఎం రేవంత్ రెడ్డి(జవీ =వఝుత్‌ష్ట్ర =వసుసుఎ) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు.

2లో

## విదేశాల్లో తలదాచుకున్న గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం

**- అమిత్ షా**



- మలేషియాలో ముగ్గురు గ్యాంగ్‌స్టర్లు అరెస్ట్
- జస్‌ప్రీత్, అజయ్, పవన్‌దీప్ సింగ్‌లుగా గుర్తింపు
- బంబీహా గ్యాంగ్‌తో సంబంధాలు
- బెదిరింపులు, ఆయుధాలు, డ్రగ్స్ కేసులు
- లూథియానా గ్రనేడ్ దాడి కుట్రలోనూ ప్రమేయం
- ఈ ఏడాది 51 మంది నేరస్థుల అప్పగింత
- విదేశాల్లో దాక్కున్న నిందితులపై చర్యలు

2లో

దేశంలో కుట్రలకు పాల్పడి విదేశాల్లో తలదాచుకున్న నిందితులపై భారత్ ఉక్కుపాదం మోపుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షాఅన్నారు. దేశం విడిచి పారిపోయిన ముగ్గురు గ్యాంగ్‌స్టర్లను మలేషియాలో పట్టుకున్న దర్యాప్తు ఏజన్సీలు భారత్‌కు తీసుకొచ్చిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.

## పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం



- పవన్ కళ్యాణ్ చొరవతో తీరుతున్న దాహార్తి
- రూ. 280 కోట్ల నిధుల కేటాయింపు
- 96 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి
- గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సరఫరా

2లో

## శాఖల్లో సమర్థత -- సేవల్లో నాణ్యత

### సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం డేటా ఇంటిగ్రేషన్

- డెంగీ, మలేరియా నివారణకు హాట్‌స్పాట్‌ల గుర్తింపు
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం




**అమరావతి, ఆగస్ట్ 24 :** ఏఐ అసిస్టెంట్, డిజి వెరిఫై, డేటా లేక్, బ్లాక్ చెయిన్... వంటి సాంకేతికతను వినియోగించుకుని ఆన్‌లైన్ సేవలు మరింత సులభతరం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పని లేకుండా సేవలు అందించాలన్నారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా అందిస్తున్న 1,204 సేవలకు సంబంధించి డేటా ఎంట్రీ సమాచారాన్ని మరింత సంక్షిప్తం చేయాలన్నారు. సర్టిఫికేట్స్ అప్‌లోడ్ చేసే పని లేకుండా డేటా ఇంటిగ్రేషన్ జరగాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ సమీక్షలో వివిధ శాఖల పనితీరు, పురోగతి గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలు మరింత సమర్థత పెంచుకోవాలని, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

**క్రాప్ అలర్ట్‌లపై పర్యవేక్షణ**

ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో పంటల పరిస్థితిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈసారి వ్యవసాయ దిగుబడులు సాధారణం కన్నా 20 శాతం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా కృష్ణా డెల్టాకు సెప్టెంబర్ నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు అందించగలమని చెప్పారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు సమృద్ధిగా నీరందించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే సాగు మొదలు పెట్టని చోట వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సహించాలని నిర్దేశించారు. రైతులకు ఎప్పటికప్పుడు క్రాప్ అలర్ట్ పంపడంతో పాటు దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇందుకోసం ఏపీటీఎస్ అనలిటిక్స్ కూడా వినియోగించుకుని... అవేర్‌తో సమన్వయం చేసుకోవాలని సీఎం అన్నారు. తాగునీటి వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు. అటు మలేరియా, డెంగీ కేసుల నివారణకు హాట్ స్పాట్ లు గుర్తించి, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

2లో

## 22ఏ భూముల అంశంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు: మంత్రి పొంగులేటి

- 22ఏ భూముల విషయంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు
- బాధితులకు న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీ
- 22ఏ జాబితా, వివిధ ఆర్డర్ల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్
- రిలాక్సేషన్ వచ్చిన భూముల సమస్యలు క్లియర్ చేశాం
- ఈనెల 18 నుంచి టోల్‌ఫ్రీ 1162కు 1,162 కాల్స్
- వచ్చిన ఫిర్యాదులను జిల్లాల వారీగా అధికారులకు పంపిణీ
- ప్రైవేటు ఆస్తుల కంటే ప్రభుత్వ ఆస్తుల సమస్యలే ఎక్కువ
- నిలిచిపోయిన 22ఏ రిజిస్ట్రేషన్లు 24 గంటల్లో క్లియర్




హైదరాబాద్: 22ఏ భూముల అంశంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని.. వారికి న్యాయం చేస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"22ఏ జాబితాలోనివి, వివిధ ఆర్డర్లలో ఉన్న వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశాం. రిలాక్సేషన్ వచ్చిన వాటిని క్లియర్ చేశాం. మేడ్చల్‌లోని భూదాన్ భూముల్లోని వాటిని తిరస్కరించాం. ఈనెల 18 నుంచి టోల్‌ఫ్రీ నంబర్‌కు 1162 కాల్స్ వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చిన కాల్స్‌ను జిల్లాల వారీగా పంపించాం. ప్రైవేటు ఆస్తులవి కాకుండా ప్రభుత్వ ఆస్తుల సమస్యలే ఎక్కువ. 22ఏకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన వాటిని 24 గంటల్లో క్లియర్ చేశాం. ఎక్కడైనా ఒకట్రెండు ఆగిపోతే పరిష్కరిస్తాం.. ఆందోళన అవసరం లేదు" అని పొంగులేటి తెలిపారు.

- ఎక్కడైనా ఒకట్రెండు సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం
- ప్రతి సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాం

## రామచందర్‌రావుకు పొన్నం ప్రభాకర్ కౌంటర్

- చేతనైతే కేంద్రం నుంచి నిధులు సాధించండి
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మొసలి కన్నీరు వద్దు
- పాత బకాయిలను విడతల వారీగా చెల్లిస్తున్నాం
- ఈ ఏడాది నుంచి అడ్వాన్స్ పేమెంట్‌కు చర్యలు
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉందా?



2లో




# సంపాదకీయం

## ఇప్పటికీ అంతే కొత్త పాళీ!

తాపీ ధర్మారావు తన జీవితంలో ఒక మూడేళ్ళపాటు ఒక్క ముక్క రాయలేదు. ఆ కాలం గురించి ఆయన ఇలా రాసారు: "...పూర్వపు రీతినే వ్రాసివేద్దామంటే, నా హృదయంలో కలిగిన మార్పు దానికి ఒప్పుకునేది కాదు. అందుచేత మౌనం కలిగింది నా కలానికి. దీనివల్ల స్నేహితులయిన పత్రికా సంపాదకులకి నాపై కోపం కూడా కలిగింది ఏమి చేయను? నాపై నాకే కోపం కలిగినపుడు ఇతరులకి కలగదా!..."

1933 నుంచి 1936 మధ్య ఆ మూడేళ్ళ కాలంలోనూ చేసినదేమిటో కూడా ఆయన రాసుకున్నారు: "మూడు సంవత్సరాలు--వెయ్యిరోజులు--దాటిపోయాయి. ఒక్క ముక్క అయినా వ్రాయలేదు... ప్రచురించడం అంతకన్నా లేదు. నిజమే, కాని, చదివినది మాత్రం చాలా ఉంది. దగ్గరదగ్గర 40, 50 వేల పేజీల సారస్వతం చదవగలిగాను. సారస్వతం అంటే ఎలాంటి సారస్వతం? ...దేశదేశాలలోనూ, ఖండఖండాలలోనూ ప్రఖ్యాతి పొందిన గ్రంథాలు. వందలకొద్ది ఇతర భాషలలోకి తర్జుమా అయిన గ్రంథాలు, అన్ని జాతులవాళ్ళ పొగడ్తల్నీ, లక్షలకొద్దీ బహుమానాన్నీ పొందిన గ్రంథాలు. ప్రపంచంలోని జనులనీ, వాళ్ళ అభిప్రాయాలనీ ఒక్కసారి మార్చివేసిన గ్రంథాలు. రషియా, జర్మనీ, నార్వే, స్వీడను, ఫ్రాన్సు, ఇంగ్లండు, అమెరికా... ఈ దేశాలలో మిక్కిలి ఉత్తమమైన గ్రంథాలు. ఈ గ్రంథాలు కరువుదీర చదివాను. నా స్వభావాన్నిబట్టి చదివిన వాటిని గురించి విమర్శించుకున్నాను. ఆలోచించుకున్నాను. తరువాత ఆయా దేశాల్లో ఆ గ్రంథాలను గురించి విమర్శనలు చూశాను. నోబెల్ మొదలైన గొప్ప గొప్ప బహుమానాలు ఈ గ్రంథాలకెందుకిచ్చారో తెలుసుకున్నాను. దీని అంతటివల్ల నా అభిప్రాయాలు చాలా ఎక్కువగా మారిపోయాయి. మారక తప్పదు ఆ గ్రంథాలని చూచిన తర్వాత."

ఈ మాటలన్నీ తాపీ ధర్మారావు పుస్తకం 'కొత్తపాళీ'లోని తొలి పేరాలు. రాయకుండా గడిపిన మూడేళ్ళ తర్వాత గూడవల్లి రామబ్రహ్మం నడిపిన 'ప్రజామిత్ర' పత్రికలో 1936 సంక్రాంతి సంచిక నుంచి ధారావాహికంగా ప్రచురింపబడిన ధర్మారావు వ్యాసాలే 'కొత్తపాళి' సంపుటి. అప్పటికి ధర్మారావు వయసు నలభైకు మించలేదు. ఆయన్ను వ్యావహారిక భాషా వైతాళికుడిగా మనం కొనియాడుతాం. ఘనమైన పత్రికా సంపాదకుడిగా గౌరవిస్తాం, తెలుగు సినిమాలకు చక్కని భాషను, స్క్రీన్ ప్లే విధానాన్ని ఇచ్చిన దార్శనికుడిగా కీర్తిస్తాం. అయితే తెలుగు సాహిత్య విమర్శకుడిగానూ ఆయన పేరు గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉంది.

ఇటీవల మళ్ళీ వారి రచనలు 'ఇనుప కచ్చడాలు', 'దేవాల యాలపై బూతు బొమ్మలు', 'సాహిత్య మొర్మరాలు', 'పాత పాళీ', 'కొత్తపాళీ' పుస్తకాలను జాగ్రత్తగా చదివాను. సాహిత్య విమర్శను కూడా బొరుగులు తిన్నంత సులువుగా అందివ్వగలిగిన ప్రతిభాశాలి తాపీ. 'కొత్తపాళీ' గురించి చాలామంది రాశారు, శ్లాఘించారు, తాపీవారికి పర్యాయపదంగా వాడారు. అయినా ఇప్పటికీ తెలుగు పాఠకులు 'కొత్తపాళీ'ని కొత్తగా, సమగ్రంగా, సవ్యంగా చూడాల్సి ఉందనే అనిపిస్తోంది.

నిజానికి తాపీధర్మారావు 'కొత్తపాళీ' ద్వారా సాహిత్యరచనకు ఒక సిలబస్ రూపొందించారు. ఏది సాహిత్యం? ఎవరి కోసం ఆ సాహిత్యం? దాని ఉద్దేశ్యం ఏమిటి? ఎలా రాయాలి? అలానే ఎందుకు రాయాలి? -- అనే విషయాలపట్ల సమగ్రమైన అవగాహన కలిగిస్తారు. అలాగే కవి లేదా రచయిత నిల్చున్న కాలానికీ, సమయానికీ -- గతాన్నీ, గత సాహిత్యాన్ని ఎలా చూడాలి? ఏమి స్వీకరించాలి? అలాగే భవిష్యత్తులో బాధ్యత ఏమిటి? అని కూడా చాలా సులువుగా బోధపడేట్టు విశ్లేషిస్తారు.

సాహిత్య విమర్శకుడిగా ధర్మారావులో పాండిత్యం, విశ్లేషణ, ఓపిక విశేషంగా ఉన్నాయి. అంతకుమించి వారి విమర్శలో మనం చూడాల్సినవి మరిన్ని ఉన్నాయి: అ) సాహిత్య విమర్శను రీడబుల్‌గా రాయడమూ, ఆ) హాస్యాన్ని, వ్యంగ్యాన్ని, వెటకారాన్ని పుష్కలంగా వాడటమూ, ఇ) ఎటువంటి ద్వేషం లేకుండా సహనం, సమన్వయంతో కూడిన దృష్టితో సాహిత్య పరిశీలన చేయడమూ, ఈ) హేతుబద్ధంగా ఏది ప్రయోజనకరమో, కాదో అని విశ్లేషించి చూపడమూ, ఉ) తెలుగునూ, తెలుగు సాహిత్యాన్ని నెత్తిన పెట్టుకు అవి మరింత ఉజ్జ్వలంగా ఉండాలనడమూ -- వెరసి నవనవోన్మేషంగా తెలుగు సాహిత్య విమర్శకు కొత్తచూపు ఇవ్వడమూ.

ఈ వ్యాసాలను 1955లో పుస్తకంగా వెలువరిస్తూ ఇలా అన్నారు: "...నాకు సంస్కృతం మీద ద్వేషమని కొందరయ్యలంటూంటారు. కాదు: నాకు కావాలి సంస్కృతం, కొద్దో గొప్పో ఇప్పటికీ చదువుకుంటుంటాను. అది గొప్ప రత్నాల గని. నిజమే. ఇష్టమున్నవాళ్ళు సంస్కృతం చదవవలసిందే, దానిలో ఉన్న విజ్ఞానం తెలుసుకోవలసిందే, ఆ విజ్ఞానాన్ని తెలుగులోనికి తీసుకురావలసిందే. అది కూడదనను. అనవసరంగా ఆ భాషను దిగుమతి చేయకండంటాను. తెలుగుతనం నిలుపమంటాను. అంతే..."

అలాగే కొత్తపాళీ చివరి వ్యాసం చివరలో ఇలా అంటారు: "...సాహిత్యాన్ని పట్టి ఆ జాతి వారి విజ్ఞానము, జీవన విధానము, ఆచారాలు, సంస్కృతి తెలుసుకోవడానికి వీలుండాలి. సాహిత్యంలో జాతి కనబడాలి. జాతికి సాహిత్యం అద్దంలాగుండాలి." "తెలుగు కవి, తెలుగు రచయిత, తెలుగు ప్రజల జీవితంలో ఉండి వ్రాయాలి... తెలుగు సంస్కృతీ, తెలుగు గడ్డా, యుగయుగాల నుంచి వచ్చిన తెలుగు విజ్ఞానమూ తనకిచ్చిన శక్తీ, అతను తెలుగు ప్రజకి రుణపడి ఉన్నాడు. ఆ రుణం తీర్చాలి; తన ఇష్టం వచ్చినట్టు వినియోగించుకోకూడదు. మళ్ళీ తెలుగువాళ్ళకు తాను కొంత చెల్లించాలి," అని కూడా చెప్తారు తాతాజీ.

ఈ క్లారిటి చూడండి: "...అందులో సంస్కృతమే ఉండనీయండి, తెలుగే ఉండనియ్యండి, ఇంగ్లీషు, హిందూస్తానీ మరేదయినా ఉండనీయండి. ఏమైనాసరే తెలియడం ప్రధానం..." అంటారు. 1936లో రాసిన మాటలు నేటికీ చాలామందికి ఎంతో అవసరమనిపిస్తుంటుంది -- కొన్ని సమయాలలో వినిపించే వాదనల రొద వింటూంటే!

వారి 'కొత్తపాళీ' వ్యాసాల నుంచి కొన్ని పదునైన వాక్యాలు, పరిశీలనలు:

1) తెనుగు చేస్తానని చెప్పి, మరింత సంస్కృతం గుప్పి తెలియకుండా చేయడం అక్రమం, తన పాండిత్యం ప్రదర్శించడానికే వ్రాసుకొనడమే అంటుంది మొల్ల-- నన్నయ గురించి.

2) జాను తెలుగు కోసమూ, ద్విపదల కోసమూ, తెలుగు ప్రజల గాథల కోసమూ చూచేవాళ్ళు కొంతమంది ఉండేవాళ్ళు -- నన్నెచోడుడు, పాలకురికి సోమనాథుడు మొదలైన వాళ్ళు. వీళ్ళ పేర్లే మొన్న మొన్నటిదాకా మనకు తెలియకుండా పోయాయి. 3) కవిసమయాలన్నారు, సాహిత్యసూత్రాలన్నారు, కావ్యమర్యాదలన్నారు, నాటకలక్షణాలన్నారు, వెయ్యిపేర్లు చెప్పారు. పదివేల నియమాలు దింపారు... ఇవన్నీ సంస్కృతం రేవులో నుంచే దిగుమతి. 4) పగలు కలువపువ్వులు వికసించి ఉండటం ఎంతమంది చూచారు కాదు? అవి కలువలు కావంటారా? 5) తెలుగులో తెలుగు సాహిత్యాన్ని చూపాలి. సంస్కృతం పరిచయం వల్ల మరింత అభివృద్ధి పొందడానికి బుద్ధిపుట్టాలి. గాని బానిస బుద్ధి పుట్టిపోకూడదు. 6) కృష్ణరాయ చక్రవర్తినీ, ఆతని ఆముక్తమాల్యదా చూడండి. ఆ ఊహాచాతురీ ఆ ప్రపంచ పర్యావలోకనమూ, ఆ కవిత్వదృష్టీ చూచినవాళ్ళకి అతడు గ్రుడ్డి వ్రాతగాడు కాక, ఒక నూరు కళ్ళున్న వ్రాతగాడిలా కనిపిస్తాడే! 7) పేరుగాంచిన ప్రబంధాలని మనం కొంచెం జాగ్రత్తగా చూడాలి. వాటిని కేవలం పారవేయకూడదు. అలా పారవేసినట్టయితే ఆంధ్రసారస్వత జీవనంలో మూడు, నాలుగు వందల సంవత్సరాలు వ్యర్థమయిపోయినట్టే అవుతుంది. అంత నష్టానికి ఎవరు ఒప్పుకోగలరు? 8) గ్రంథాలలో స్త్రీ పురుష సాంగత్య విషయంలోని సంగతులన్నీ మడికట్టుకుని విడిచిపెడితే బాగుండదు. 9) వేడివేడినెత్తురుతో జీవయాత్ర సాగిస్తూ ఉన్న తెలుగు ప్రజలకి మనసాహిత్యంలో జాగా లేకపోయింది. జావా, సుమత్రా ద్వీపాలకి వెళ్ళి వలసలు ఏర్పాటు చేసే చేవగలిగిన తెలుగు తనానికి జాగా లేకపోయింది. పడవలు కడుతూ, సముద్రాలు దాటిన తెలుగు సాహసానికి జాగా లేకపోయింది. ఇంతెందుకు, బ్రతికి ఉన్న తెలుగుకు జాగా లేకపోయింది.

# పాపాల ఫలితమే కారుమూరి అరెస్ట్

**మంగళగిరి, ఆగస్టు 24 :**
గత ప్రభుత్వంలో చేసిన పాపాల ఫలితమే మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్ అని, ఇది కక్షసాధింపు కాదని ఎమ్మెల్యే గల్లా మాధవి స్పష్టం చేశారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈడీ చేపట్టిన చట్టబద్ధమైన చర్యలకు కులం, కక్ష రంగు పూయడం అర్థరహితమని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో అవినీతి నిర్ణయాల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

**మద్యం కుంభకోణంలో కీలక పాత్ర**
గత ప్రభుత్వంలో మద్యం అక్రమ రవాణా, విక్రయాల్లో కారుమూరి నాగేశ్వరరావు ప్రధాన పాత్ర పోషించారని గల్లా మాధవి ఆరోపించారు. ఈ కుంభకోణంలో ఆయన కుటుంబానికి కోర్టులు కూడా బెయిల్ నిరాకరించిన విషయాన్ని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో చట్టం నిష్పక్షపాతంగా తన పని తాను చేసుకుపోతోందని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటుంటే కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొన్నారు.

**ప్రజలను మభ్యపెట్టే యత్నం**
వైసీపీ నాయకులకు న్యాయస్థానాలు, రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఆమె విమర్శించారు. చేసిన తప్పుల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, రాజకీయ ముసుగులో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# మద్యం కుంభకోణానికి కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్

**చట్టం ముందు అందరూ సమానమే**
అవినీతికి పాల్పడింది ఎవరైనా చట్టం ముందు సమానమేనని మంత్రి స్పష్టం చేశారు. దోచుకున్న ప్రజాధనాన్ని ఫేక్ కంపెనీలు, డెన్‌ల ద్వారా ఎన్నికల్లో ఖర్చు చేశారని తెలిపారు. పక్కా ఆధారాలు ఉండటం వల్లే న్యాయస్థానాలు నిందితులకు బెయిల్ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దర్యాప్తు సంస్థలపై రాజకీయ కక్షలంటూ ఎదురుదాడి చేయడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని తెలిపారు.

**బలహీన వర్గాలను పావులుగా వాడుకున్నారు**
స్వార్థ ప్రయోజనాల కోసం బీసీ, ఎస్సీ, మైనారిటీ నాయకులను పావులుగా వాడుకుని చివరకు వారిని బలిపశువులను చేశారని ఆరోపించారు. ఎటువంటి నేర చరిత్ర లేని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు వంటి వారిని మద్యం దోపిడీలోకి లాగారని తెలిపారు. లూటీ చేసిన ప్రజాధనాన్ని రియల్ ఎస్టేట్, విదేశీ మైనింగ్ వ్యాపారాలకు తరలించారని మంత్రి పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# తెలంగాణపై ఏంటీ వివక్ష?

మొదటి పేజీ తరువాయి

గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకొనేందుకు కుట్రలు చేశారంటూ మండిపడ్డారు.

**భాజపా నేతలు నా పర్యటనపై తప్పుదోవ పట్టించారు!**
లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, భాజపా నేతల తీరును ప్రశ్నించారు. "రాష్ట్రాలకు కేంద్రం సహకరించకపోవడం మన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. విద్యలో సహకారం, పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటన తలపెట్టాను. బ్రిటన్‌కు అనుమతించి.. అమెరికా పర్యటనను కేంద్రం నిరాకరించింది. పెట్టుబడులు సాధన కోసం గతంలోనూ విదేశాలకు వెళ్లాం. కానీ ఈసారి లండన్‌కు అనుమతించి అమెరికా వెళ్లకుండా చేశారు. కేంద్రం వైఖరిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ శ్రేణులతో పాటు విద్య, క్రీడల విధానాలు, పెట్టుబడుల విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతకు మేలు జరుగుతుందని నమ్మే వారంతా తప్పుబట్టారు. విదేశాంగ శాఖ నా పర్యటనను తిరస్కరించడంతో పాటు భాజపా నేతలు కొందరు నా పర్యటన వివరాలపై తప్పుదారి పట్టించేలా, వ్యక్తిగత ఆరోపణలు చేశారు. నా అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పి తప్పుదోవ పట్టించారు.

**'రాజకీయ కారణం' అంటే ఏమిటి?**
నా విదేశీ పర్యటనలో ఎలాంటి గోప్యత లేదు. ఈ పర్యటనకు దరఖాస్తు చేసినప్పుడు అన్ని విషయాలూ స్పష్టంగా పేర్కొన్నాం. విద్య, క్రీడలు, రాష్ట్రంలో పెట్టుబడులకు అమెరికాలో ప్రఖ్యాత వర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని చెప్పాం. యూకే, యూఎస్ పర్యటనకు ఒకే తరహా వివరాలు ఇచ్చాం. నా పర్యటన మొత్తం షెడ్యూల్‌ను విదేశాంగ శాఖ ముందు ఉంచాం. కానీ, రాజకీయ కారణాల వల్ల అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరిస్తున్నట్లు విదేశాంగ శాఖ బదులిచ్చింది. రాజకీయ కారణంతో అనుమతి ఇవ్వడంలేదని విదేశాంగ శాఖ బదులిచ్చింది. రాజకీయ కారణం అంటే ఏమిటీ? బ్రిటన్ పర్యటనకు ఓకే చెప్పి.. అమెరికా పర్యటనను మాత్రం ఎందుకు అడ్డుకున్నారు. నేను తెలంగాణ సీఎంను.. కాంగ్రెస్ సీఎంను కావడమే కారణమా? ఒక సీఎం విదేశాలకు వెళ్తే విదేశీ రాయబారులు వెంటే ఉంటారు. ప్రతి కార్యక్రమాన్నీ వారు పర్యవేక్షిస్తారు.

**నన్ను అడ్డుకున్నా.. లక్ష్యాన్ని అడ్డుకోలేరు**
కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా.

**మోదీ పాక్ వెళ్లొచ్చు.. మేం అమెరికా వెళ్లకూడదా?**
నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉంది.

**తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని ఖండించాలి**
తెలంగాణ సీఎంకు అనుమతి నిరాకరించడం అంటే ఒక వ్యక్తిగా రేవంత్ రెడ్డికి ఎదురైన నిరాకరణ కాదు.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం.. తిరస్కరణ. ఈ తిరస్కరణకు కారణం గుజరాత్ ఆధిపత్యం. రాజకీయ కారణాలు చూపించి అనుమతి నిరాకరించడాన్ని తెలంగాణ సమాజం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరముంది. తెలంగాణ సీఎంను అమెరికా వెళ్లకుండా అడ్డుకోవడమంటే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. రాష్ట్రం పట్ల కేంద్రం స్పష్టమైన వివక్షను చూపిస్తోంది. ఇది ఏమాత్రం సహించరానిది. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పులివెందుల తాగునీటి పథకానికి
# పునరుజ్జీవం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 24**



జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తాగునీటి ప్రాజెక్టులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభించి నిర్లక్ష్యం చేసిన పథకాలకు సైతం ప్రాధాన్యమిస్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకం పనులను వేగవంతం చేశారు. దాదాపు రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు పూర్తి చేసి నిబద్ధత చాటుకున్నారు.

ఏడు మండలాల పరిధిలో ఐదున్నర లక్షల మంది దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ పథకం గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు చేసిన ప్రయత్నాలతో కేంద్రం జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్లు పొడిగించింది. దీంతో ఈ పథకానికి దాదాపు రూ. 280 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశారు.

పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఇప్పటికే ఈ పథకం ద్వారా తాగునీరు అందుతుండగా, పులివెందుల పట్టణంలో పనులు 100 శాతం పూర్తయ్యాయి. లింగాల మండలంలో 24 ఆవాసాలకు త్వరలో నీరందనుంది. 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు గాను 1,106 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయింది. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

# విదేశాల్లో తలదాచుకున్న గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

నిందితులు బంబీహా ముఠాతో సంబంధాలు కలిగిన జస్‌ప్రీత్ సింగ్, అజయ్ సింగ్, పవన్‌దీప్ సింగ్‌లుగా తెలిపారు. వీరిపై పలు తీవ్రమైన నేరాల ఆరోపణలు ఉన్నాయని షా పేర్కొన్నారు. బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నారని వెల్లడించారు.

ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 51 మంది కరడుగట్టిన నేరస్థులను విదేశాల నుంచి భారత్‌కు రప్పించినట్లు ఆయన తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో సురక్షిత, భద్రమైన భారత్ లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లూథియానాలో జరిగిన గ్రనేడ్ దాడి కుట్రలోనూ వీరి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

# మతం మారాలని సౌజన్యపై సాధిక్ ఒత్తిడి తెచ్చాడు: కాకినాడ ఎస్పీ

కాకినాడ: ఏఈ నూకరాజు కుటుంబం సామూహిక ఆత్మహత్య కేసులో దర్యాప్తు కొనసాగుతోందని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. నూకరాజు, ఆయన కుమార్తె సౌజన్య వేర్వేరుగా రాసిన సూసైడ్ నోట్‌లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ రెండింటిలోనూ రైఫిల్ షూటింగ్ కోచ్ సాధిక్‌ఖాన్ వేధింపులతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పేర్కొనడంతో అతడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. కాకినాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు.

"ఏఈ నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య, మనవడు రియాన్స్ రెడ్డి గోదావరిలో దూకారు. రియాన్స్ ప్రాణాలతో బయటపడగా మిగిలిన ముగ్గురు మృతిచెందారు. రాజమహేంద్రవరంలో తొలుత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం. నూకరాజు వద్ద, సౌజన్య స్కూటీలో రెండు సూసైడ్ నోట్‌లు దొరికాయి. మతం మారాలని సౌజన్యపై సాధిక్ ఒత్తిడి తెచ్చాడు. ఆమె మామ భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సర్పవరం పీఎస్‌లో కేసు నమోదు చేశాం. నిందితుడు సాధిక్‌ఖాన్ కోసం కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి 10 పోలీసు బృందాలతో ఐదు రాష్ట్రాల్లో గాలింపు చేపట్టాం. చివరికి యూపీలోని మేరఠ్‌లో అతడి ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేశాం. స్థానిక కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారంట్‌పై కాకినాడ తీసుకొచ్చాం.

**5 రోజుల్లో 4 రాష్ట్రాల్లో సాధిక్ మకాం**
నూకరాజు కుటుంబం ఆత్మహత్య తర్వాత పరారై మేరఠ్ చేరుకున్న సాధిక్.. స్నేహితులకు మాయమాటలు చెప్పి ఆశ్రయం పొందాడు. ఫోన్, డబ్బు పోయినట్లు వారికి చెప్పాడు. అతడిపై వస్తోన్న మరికొన్ని ఆరోపణలపై విచారణ జరుగుతోంది. నిర్ధారణ అయ్యాక ఆ వివరాలు వెల్లడిస్తాం. హత్య, బలవంతపు మతమార్పిడి సెక్షన్ల కింద సాధిక్‌పై కేసులు నమోదు చేశాం. నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తాం. కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరతాం. కస్టడీలో ప్రశ్నిస్తే మరిన్ని విషయాలు తెలుస్తాయి. సామూహిక ఆత్మహత్య ఘటనకు ముందు బాధితులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఇబ్బందికర పరిస్థితులు వచ్చినప్పుడు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. పోలీసులు అండగా ఉంటారు. క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు" అని ఎస్పీ కోరారు.

**సాధిక్‌ఖాన్‌కు 14 రోజుల రిమాండ్**
సాధిక్‌ఖాన్‌ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం అతడికి 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం కాకినాడ సబ్‌జైలుకు సాధిక్‌ఖాన్‌ను తరలించారు. నిందితుడిని వారం రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ సర్పవరం పోలీసులు కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేయనున్నారు.

# నాపై నిఘా పెట్టారు.. ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన ఆరోపణలు



నిజామాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడి ఆదేశాల మేరకు తన కదలికలపై నిఘా ఉంచేందుకు.. తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన ఓ ఏసీపీ స్థాయి అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్' వేదికగా సోమవారం ఆరోపణలు చేశారు. డీజీపీ సీవీ ఆనంద్ సమర్థమైన అధికారి అని పేర్కొంటూనే.. పోలీసు వ్యవస్థ పనితీరుపై ఎంపీ పలు ప్రశ్నలు సంధించారు. 'తెలంగాణ పోలీస్ శాఖ రాజ్యాంగం, చట్టబద్ధమైన ఆదేశాల ప్రకారం పనిచేస్తోందా? లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు నడుచుకుంటోందా?' అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ రాజకీయ కుటుంబాలకు కాకుండా చట్టానికి జవాబుదారీగా ఉండాలని అర్వింద్ పేర్కొన్నారు.

# శాఖల్లో సమర్థత -- సేవల్లో నాణ్యత

మొదటి పేజీ తరువాయి

అయితే గత ఏడాది ఇదే సమయానికి 1,361 డెంగీ కేసులు నమోదైతే... ఈ ఏడాది ఇప్పటికి 401 కేసులు నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో కార్బన్ న్యూట్రల్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రెన్యువబుల్ ఎనర్జీపై ఎక్కువ దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సోలార్ రూఫ్ టాప్‌లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## నిజం గెలుస్తుందని నమ్మకంతో ముందుకు సాగాను : మాజీ ఎమ్మెల్యే రేగా.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 24.

కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన అక్రమ కేసులపై న్యాయ పోరాటంలో విజయం సాధించి పెట్టిన కేసులన్నీ రాజకీయ కుట్రతో పెట్టినవని హైకోర్టు కేసు కొట్టేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా నియోజకవర్గ ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ...ఒక మహిళను అడ్డుపెట్టుకొని ఇలాంటి రాజకీయాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైనది కాదు అని హెచ్చరించారు..లైంగిక వేధింపుల కేసు వల్ల తన కుటుంబం ఎంతగానో మనస్తాపం అనుభవించిందని, కానీ నిజం గెలుస్తుందనే నమ్మకంతో ముందుకు సాగామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు..నాపై నమోదుచేసిన కేసు పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగమేనని, న్యాయం మీద ఉన్న విశ్వాసంతోనే న్యాయపోరాటం చేశాను, చివరకు సత్యమే గెలిచింది. ప్రజల ఆశీర్వాదం,పార్టీ నాయకులు, కార్యకర్తలు అందించిన అండతో ఈ పోరాటంలో నిలబడగలిగాను. రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు,కానీ తప్పుడు ఆరోపణలు చేసి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం ప్రజాస్వామ్యానికి మంచి కాదు. ఇకపై ప్రజాసేవకే మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని అన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటినుంచి ప్రభుత్వానికి



ప్రతి క్షణం వారు ఇచ్చిన హామీలపై గుర్తు చేస్తూ ధర్నాలు పోరాటాలు సాగిస్తూ ప్రజల పక్షాన నిలబడతామని సూచించారు.

### కళ్యాణలక్ష్మి నిధులను వెంటనే విడుదల చేయాలి :

హైకోర్టులో కళ్యాణ లక్ష్మి పథకం పై కేసు పెండింగ్‌లో ఉన్నా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం సరికాదని",

పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.

### హైకోర్టు అంశంపై కాంగ్రెస్



### ప్రభుత్వం స్పందించాలి :

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడం వల్ల సమస్య మరింత జాప్యమవుతోందని రేగా కాంతారావు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే న్యాయపరమైన ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన పేదలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరించాలని, పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సాయం అందించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళ్యాణలక్ష్మి నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత రెడ్డిపాలెం ప్రజల రేషన్ కష్టాలు తీర్చాలి : సర్పంచ్ నాగ కుమారి.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 24.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని పాత రెడ్డిపాలెం గ్రామానికి ప్రత్యేకంగా రేషన్ షాప్ కేటాయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై సర్పంచ్ సాగబోయిన నాగకుమారి, ఉప సర్పంచ్ సానుకొమ్మ శ్రీనివాసరెడ్డి పినపాక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన తర్వాత ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాత రెడ్డిపాలెంకు రేషన్ షాప్ మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో రేషన్ షాప్ లేకపోవడంతో ప్రభుత్వం అందించే బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు పొందేందుకు సమీపంలోని ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వృద్ధులు, మహిళలు, కూలీలు అధికంగా ఉండటంతో రేషన్ సరుకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని



తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాత రెడ్డిపాలెం గ్రామానికి ప్రత్యేక రేషన్ షాప్ మంజూరు చేయాలని సర్పంచ్, ఉప సర్పంచ్ వినతి పత్రం ద్వారా సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యను అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి,





●తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, 2026:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం- 2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించబడిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని, పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని, దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం- 2026 లో భాగంగా 41 లక్షల మొక్కలను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 27 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, నిర్ణీత గడువులోగా 100 శాతం లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, 2026:

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి. రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఝాన్సీ స్వయం సహాయక సంఘం సభ్యులు తమ సంఘంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ మక్బూల్ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్ వాసులు తమ కాలనీలో రోడ్ల



మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొండగొర్ల చంద్రశేఖర్ తమకు కన్నేపల్లి మండలం పోలంపల్లి శివారులో గల భూమి ఆన్ లైన్ లో ఇతరుల పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటున సవరించి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఊత్కూర్ కు చెందిన తనుగుల సందీప్ కుమార్ తాను, తన భార్య దివ్యాంగులమని, నిరుపేదలమని, తమకు జీవనోపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని భగత్ సింగ్ నగర్ టు చెందిన ఎం.ప్రభావతి తనకు కొంత స్థలం ఉందని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం ముల్కలపేట గ్రామానికి చెందిన తగరం పరంజ్యోతి తమ భూమి



నిషేధిత జాబితాలో చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన శనిగారపు బాపు తమ ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని, భూమి కాగితాలు, ఖరీదైన వస్తువులు, మంచాలు, బట్టలు పూర్తిగా కాలిపోయాయని, తమ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నుంచి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా... ఏశమేని గణేష్‌కు ఘన సన్మానం

కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఆగస్టు 24 మెట్‌పల్లి:

ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఏశమేని గణేష్‌ను మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డా. బూరం సంజీవ్, కార్యదర్శి మహమ్మద్ అజీమ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

తోటి జర్నలిస్ట్‌గా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చిన ఏశమేని గణేష్ ఇప్పుడు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని డా. బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు. జర్నలిజం రంగంలో పనిచేస్తూనే కార్మికుల సమస్యలపై అవగాహన కలిగి ఉండటం, వారి హక్కుల కోసం పోరాడే బాధ్యతను



స్వీకరించడం అభినందనీయమన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని, తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు ఏశమేని గణేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ , అప్పం చిన్నారెడ్డి, తేలుకంటి గంగాధర్, అజ్మీరి గంగాధర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిపల్లి మాజీ వార్డు సభ్యులు జంతుక అల్లాజికి ఎమ్మెల్యే కసిరెడ్డి. పరామర్శ

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు జంతుక అల్లాజీ గారి మాతృమూర్తి మైసమ్మ గుండెపోటుతో ఈనెల 23న మృతిచెందింది. ఆమె మృతి పట్ల మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ కసిరెడ్డి సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, పీసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఉదయం జంగారెడ్డి పల్లి కి చేరుకొని మాజీ వార్డు సభ్యులు జంతుక అల్లాజి . పరామర్శించి వారి మాతృమూర్తి దివంగత జంతుక మైసమ్మ. సమాధి వద్ద పూలమాలలు ఉంచి నివాళు



లర్పించారు. అనంతరం అల్లాజీ, వారి కుటుంబీకులను ఎమ్మెల్యే గారు ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే. వెంట కాంగ్రెస్ నాయకులు ఖాదర్ , కృష్ణానాయక్, ఫరీద్, ప్రసాద్ , కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ ముఖ్యనాయకులు తదితరులు పాల్గోన్నారు

## విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, 2026:

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న అల్పాహారం పోషక విలువలతో సకాలంలో అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల కేంద్రీకృత వంటశాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ క్రమంలో హరే కృష్ణ ఫౌండేషన్ వారు కార్యక్రమం నిర్వహణకు ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో



చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, విద్యాభ్యాసానికి తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 23.75 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజల సంక్షేమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు



సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారులో మృతదేహం కేసును ఛేదించిన ఎల్కతుర్తి పోలీసులు

### మానస హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ఎల్కతుర్తి, ఆగస్టు 24 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ సమీపంలోని కారులో మహిళ మృతదేహం లభించిన కేసులో నిందితుడు ఏడెల్లి వినోద్‌కుమార్ (34)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 21న కారులో నుంచి దుర్వాసన రావడంతో స్థానికుల సమాచారంతో పోలీసులు పరిశీలించగా డిక్కీలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభించింది. వరంగల్ సీపీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఆదేశాలతో కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో



మూడు బృందాలు దర్యాప్తు చేపట్టాయి. ఆదివారం నాగార్జున సీడ్స్ ప్రాసెస్ ప్లాంట్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మృతురాలు మానస తనను వివాహం చేసుకోవాలని కోరడంతో జరిగిన గొడవ నేపథ్యంలో ఆమెను గొంతు నులిమి హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకున్న సీఐ పులి రమేష్, ఎస్ఐ నరసింహారావు, పోలీసు సిబ్బందిని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి అభినందించారు.

# నేడు గ్రామ పంచాయితీల్లో మెగా ప్లాంటేషన్

**---ప్రతి పంచాయితీలో వెయ్యి మొక్కల లక్ష్యం**
**---జిల్లా కలెక్టర్ హైమావతి**

జన సముద్రం న్యూస్ కోహెడ
ఆగస్టు 24:
(కోహెడ ప్రసాదరావు)





మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు.

ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారుల ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిన్నటి నుండి వర్షం కురుస్తుందని మరో రెండు, మూడు రోజులు కంటిన్యూగా వర్షం పడే అవకాశం ఉన్నందున మొక్కలు నాటడానికి ఇది సరైన సమయమని అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 17 లక్షల 68 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే మొక్కలు నాటడానికి 2 లక్షల పైగా గుంతలు త్రవ్వి సిద్ధంగా ఉంచడం జరిగిందని, మిగతా గుంతలు తవ్వి మొక్కలు నాటి జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ లతోపాటు అని మున్సిపాలిటీలలో నిర్దేశిత మీద మొక్కలు నాటాలని, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ఇరిగేషన్ శాఖ ఖాళీ భూములలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను, ప్రజలను ఇన్వాల్వ్ చేస్తూ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటాలని, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా వర్షాలు కురుస్తున్నందున దోమలు పెరిగే అవకాశం ఉన్నందనీ అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో రేపు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గల 780 మంది టీబీ పేషెంట్స్ మెడిసిన్స్ వాడడంపై వైద్య శాఖ అధికారులతో రివ్యూ చేయాలని అన్నారు. సెన్సెస్ 2027 కు సంబంధించి వివిధ శాఖలకు ప్రొఫార్మా అందించడం జరిగిందని ఆ ప్రొఫార్మర్ ప్రకారం వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మెగా ప్లాంటేషన్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు.

# ఖాళీ స్థలాలను తేల్చేదెప్పుడు?

**- చొప్పకట్లపాలెం ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, సిపిఎం నాయకులు**
**- బోనకల్ ప్రజావాణి లో ఫిర్యాదు**

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సోమవారం, ఆగస్టు 24:



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామకంఠం పరిధిలోని ఖాళీ స్థలాలను సర్వే చేసి గ్రామ పంచాయతీకి అప్పగించాలని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, సిపిఎం నాయకులు బండి శ్రీనివాసరావు, బోయినపల్లి పున్నయ్య, మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొండేటి అప్పారావు కోరారు. బోనకల్ లో సోమవారం జరిగిన ప్రజావాణి లో వారు ఫిర్యాదు చేస్తూ గత ఐదు నెలలుగా చెబుతున్నా, గ్రామ సభ తీర్మానం చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడంతో పాటు సమస్యలు వస్తున్నాయని తెలిపారు. గ్రామంలో వి.ఓ బిల్డింగ్ మంజూరు కాగా 46/1 సర్వే నెంబర్ లో కట్టాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేసి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆ స్థలం వద్దని పది రోజుల్లో తాము అనువైన స్థలం చూపుతామని మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు ఎపిఎం వెంకటేశ్వర్లు సమక్షంలో తెలుపగా అంగీకారం తెలిపారన్నారు. 15 రోజుల తర్వాత బిల్డింగ్ పనులు ప్రారంభం చేయగా రెవెన్యూ అధికారులు నిర్మాణం ఆపమని తెలిపారు. ఆ తర్వాత పరిణామాల్లో ఆగష్టు ఆరవ తేదీన బోనకల్ లో ఎంపిడిఓ, తహశీల్దార్,ఎపిఎం ఇతర అధికారుల సమక్షంలో జరిగిన అఖిలపక్షం, గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశంలో వారం రోజుల్లో గ్రామానికి వచ్చి సర్వే చేసి గ్రామ పంచాయతీకి ఖాళీ స్థలాలను అప్పగిస్తామని చెప్పారు. 18 రోజులు గడిచినా ఎటువంటి కార్యాచరణ లేదు. గ్రామానికి మరో వి.ఓ బిల్డింగ్ కూడా మంజూరైన నేపథ్యంలో తక్షణమే రెవెన్యూ అధికారులు సర్వే చేసి గ్రామ పంచాయతీకి ఖాళీ స్థలాలను హద్దులతో సహా అప్పగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా గొడవలు జరుగుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీ తీర్మానంకు విలువ లేకుండా అధికారులు ప్రవర్తించడం ప్రజాస్వామ్య విరుద్ధమని తెలిపారు. గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం ఆగకుండా ప్రజాస్వామ్య యుతంగా ఎవరి ఒత్తిడులకు తలొగ్గకుండా పని చేయాలని కోరారు. ఈ ఫిర్యాదు పై వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి,మార్కపుడి రజిని లు సంతకం చేశారు.

# చొప్పకట్ల పాలెం గ్రామంలో అక్రమ మట్టితోలకాలు, పంచాయతీ నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ స్థలాల కబ్జాపై జెసి కి ఫిర్యాదు

**•స్పందించిన జే సి వెంటనే తాసిల్దార్ ఫోన్**
**•పంచాయతీ నిధులు దుర్వినియోగం, ప్రభుత్వ ప్రభుత్వ స్థలాల కబ్జాపై డిఎల్ పీవో ను విచారణ కి ఆదేశం**

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సోమవారం, ఆగస్టు 24:



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ సర్పంచ్ భర్త ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబి లతో ట్రాక్టర్లతో అక్రమ మట్టి తోలకాలు జరుపట గురించి మరియు సుమారు 15 లక్షల పంచాయతీ నిధులను నాలుగు నెలల కాలంలో ఎటువంటి ఎంబీ రికార్డులు లేకుండా డ్రా చేయడం గురించి ప్రభుత్వ స్థలాన్ని అమ్మడం గురించి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో సోమవారం గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. మా గ్రామంలో సుమారు 10 నుండి 15 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. అట్టి భూమి నందు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పంచాయతీ పాలకవర్గం తెలవకుండా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా సర్పంచ్ భర్త ఆదివారం చూసుకుని జెసిబిలు ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా వందలాది ట్రిప్పుల మట్టితోలకాన్ని జరిపాడు. అదేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తే రోడ్డుకు తోలుతున్న పంచాయతీ తీర్మానం ఉంది అని చెప్పాడు. గ్రామపంచాయతీ నిధులతో అంతర్గత రోడ్లకు తోలాల్సిన మట్టిని అక్రమంగా ఊరి బయట గల ఒకరిద్దరు రైతుల స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆస్తిని అక్రమంగా తరలించాడు. సర్పంచ్ భర్త గ్రామంలో అలజల్లు సృష్టిస్తూ గ్రామ పంచాయతీ విషయాల్లో జోక్యం చేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నాడు. ఇదంతా పంచాయతీ కార్యదర్శి కనుసనల్లోనే జరగటం విశేషం. అక్రమ మట్టి తోలకాలను నిలిపివేసి అక్రమం మట్టి తోలిన జెసిబిని ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలనిమా గ్రామంలో గత 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. అందులో కొన్ని ప్లాట్లు ప్రభుత్వ భవిష్యత్తు అవసరాల రీత్యా ఖాళీగా ఉంచబడ్డాయి. గత పాలకవర్గం అట్టి ఖాళీ ప్లాటుకు ప్రభుత్వ నిధులతో మట్టితోలించి బీసీ కమ్యూనిటీ హాల్ లేదా వివో బిల్డింగు ఆ స్థలాన్ని వినియోగించాలని ఉంచింది. నూతన పాలకవర్గం ఏర్పడిన నెల రోజులకే సర్పంచ్, సర్పంచి భర్త, ఉప సర్పంచ్ కుమ్మక్కై అట్టి స్థలాన్ని వారి పార్టీకి అనుకూలమైన వ్యక్తికి రెండు లక్షలకు అమ్ముకున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి కి తెలిసి కూడా నోరుమెదపడం లేదు. ప్రభుత్వ భూమిని అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని జెసి గారిని కోరడం జరిగింది. స్పందించిన ఆయన వెంటనే విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, వార్డు మెంబర్లు దారెల్లి వెంకటేశ్వర్లు, బోయినపల్లి స్వర్ణ, తుపాకుల కవిత, దారెల్లి రమణమ్మ, మరియు గ్రామస్తులు బోయినపల్లి నరేష్, తుపాకుల నరేష్, మస్తాన్, తాళ్లూరి రామారావు, కోమ్మినేని వెంకటేశ్వర్లు, తెలపైన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 27 నుండి సమగ్ర ఓటర్ల జాబితా పై గ్రామసభలు

**•రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

జన సముద్రం న్యూస్ కోహెడ,ఆగస్టు 24:
( కోహెడ ప్రసాదరావు)



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. అవసరం ఉన్నచోట అదనపు ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు మంగళవారం లోగా పంపించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే.హైమావతి మాట్లాడుతూ, జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, కార్యాచరణ ప్రకారం గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని, అదనపు ఎ.ఈ.ఆర్.ఓ ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**•కలెక్టర్లను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ**

జనసముద్రం న్యూస్ కోహెడ
ఆగస్టు 24:
(కోహెడ ప్రసాదరావు)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం-2026 కార్యక్రమంలో జిల్లాలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా నూరు శాతం పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం-2026 లక్ష్యసాధనపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్యమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి వారం నాటికి నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు.

వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో లక్ష్యాలను సాధించలేకపోయామని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. అటవీ శాఖ నర్సరీల్లో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నందున, గుర్తించిన ప్రాంతాలకు అనుగుణంగా సరైన జాతుల మొక్కలను ఎంపిక చేసి నాటాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. నాటిన ప్రతి మొక్క జీవించేలా చర్యలు తీసుకోవాలని, పశువులు, జంతువుల నుంచి మొక్కలను రక్షించేందుకు అవసరమైన చోట్ల ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అర్బన్ ఫారెస్ట్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు. దేవాలయాల ప్రాంగణాల్లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన మొక్కలను నాటేలా అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. వనమహోత్సవం లక్ష్యాల సాధనపై ప్రజలకు అవగాహన కల్పించేలా మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కే.హైమావతి, డిఆర్డీఓ రమేష్, డీపీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో గ్రామ/వార్డు సభలు నిర్వహించాలి,





**•రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, 2026:

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. అవసరం ఉన్నచోట అదనపు ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు రేపటి లోగా పంపించాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, నోటీసులను సంబంధిత ఓటర్లకు 3 రోజులలోగా అందిస్తామని తెలిపారు. కార్యాచరణ ప్రకారం గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని, అదనపు ఎ.ఈ.ఆర్.ఓ ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో నాలుగో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

**•ప్రజావాణిలో అఖిలపక్ష నాయకుల వినతి**

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సోమవారం, ఆగస్టు 24 ::



గ్రామంలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరుతూ బోనకల్ గ్రామ అఖిలపక్ష నాయకులు సోమవారం మండల కేంద్రంలోని ఎండీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బోనకల్ గ్రామంలో సుమారు 3,400 మంది ఓటర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం మూడు పోలింగ్ బూత్‌లు మాత్రమే ఉన్నాయని నాయకులు తెలిపారు. దీంతో ఎన్నికల సమయంలో ఓటర్లు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా నాలుగో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

అలాగే ఇటీవల బీఎల్ఓలు ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారంతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను సేకరించినప్పటికీ, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పాత ఫొటోలే కనిపిస్తున్నాయని తెలిపారు. ఓటర్లు అందించిన నూతన ఫొటోలతో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను సవరించాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, బీజేపీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, గంగుల నాగయ్య, బీఆర్ఎస్ నాయకులు చిట్టోజు శ్రీనివాస్ అలియాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి కొరత

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ వెంకట్ ఆగస్టు24**

ఏలూరు జిల్లా: లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రధాన మంచినీటి ట్యాంక్‌కు నీటిని ఎక్కించే మోటార్ పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మోటార్ చెడిపోయి నెల రోజులు కావస్తున్నా సంబంధిత అధికారులు, సమస్యను పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీంతో తాగునీటి కోసం గ్రామంలోని ఇతర ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు




చెబుతున్నారు.

మోటార్ పనిచేయకపోవడానికి బోరు సమస్య కూడా కారణమని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రత్యామ్నాయంగా తాగునీటిని అందించే చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో నాయకులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నీటిని అందించేవారని, ప్రస్తుతం అలాంటి చర్యలు లేకపోవడంతో ఇబ్బందులు మరింత పెరిగాయని వారు పేర్కొంటున్నారు.

గ్రామంలో ఇలాంటి దారుణమైన తాగునీటి సమస్యను గతంలో ఎన్నడూ చూడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన మంచినీటి ట్యాంక్‌కు సంబంధించిన మోటార్ కావడంతో సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా తాగునీటిని అందించాలని, మోటార్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ములగలంపాడు గ్రామస్తులు కోరుతున్నారు.

తాగునీటి సమస్యపై అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యువతలో ఎహ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించాలి

**-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 24**

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూచనల మేరకు అప్సక్స్ /యన్ ఓ సి సహకారంతో రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎహ్ ఐ వి /ఎయిడ్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి శంకర్ మాట్లాడుతూ, యువత ఎహ్ ఐ వి /ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ఎహ్ ఐ వి వ్యాప్తి, నివారణ, ఎహ్ ఐ వి పరీక్షలు, చికిత్సా సేవలపై ప్రతి విద్యార్థి సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారా ఎహ్ ఐ వి నియంత్రణలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ఎహ్ ఐ వి /ఎయిడ్స్ పై సమాజంలో ఉన్న అపోహలను తొలగించడంలో యువత కీలక పాత్ర పోషించాలని, తమ కుటుంబాలు మరియు సమాజంలో సరైన సమాచారాన్ని వ్యాప్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై బాధ్యతాయుతమైన వైఖరిని కలిగి ఉండాలని





పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి టీ స్వాతి మాట్లాడుతూ, ఎహ్ ఐ వి /ఎయిడ్స్ నివారణకు అవగాహన కార్యక్రమాలు ఎంతో కీలకమని తెలిపారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఎహ్ ఐ వి పై సరైన సమాచారాన్ని ఇతరులకు చేరవేయాలని కోరారు.

ఎహ్ ఐ వి కార్యక్రమంలో నిర్దేశించిన 95-95-99 లక్ష్యాల సాధనకు యువత, విద్యార్థులు మరియు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ఎహ్ ఐ వి తో జీవిస్తున్న వారిని ముందుగా గుర్తించడం, ఎహ్ ఐ వి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరినీ చికిత్సా సేవలకు అనుసంధానం చేయడం, చికిత్స పొందుతున్న వారిలో వైరల్ లోడ్‌ను నియంత్రణలో ఉంచడం ద్వారా నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

అలాగే ఇంటెన్సిఫీడిచ్ కాంపెయిన్ కార్యక్రమం 8 వారాలపాటు కొనసాగుతోందని, ఇందులో భాగంగా ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12, 2026 వరకు విద్యార్థులు, యువత మరియు ప్రజల్లో ఎహ్ ఐ వి /ఎయిడ్స్ పై విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎహ్ ఐ వి పరీక్షల ప్రాధాన్యత, ఎహ్ ఐ వి నివారణ, చికిత్సా సేవలు, అపోహల నివారణ మరియు ఎహ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య సేవా సంఘం సిబ్బంది ఓ ర్ ఓ శ్రీమతి నరసమ్మ, పి ఈ శ్రీమతి ప్రియాంక, అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

యువత ఆరోగ్యంపై బాధ్యత వహిస్తూ, ఎహ్ ఐ వి /ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కార్యక్రమ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కార్యక్రమ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## త్రీడీ ప్రింటింగ్‌పై విద్యార్థినులకు శిక్షణ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 24**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో త్రీడీ సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటి అవసరాలకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసే విధానంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఆగస్టు 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖకు చెందిన మహిళల కోసం శాస్త్ర సాంకేతిక కార్యక్రమం ఆధ్వర్యంలో 'త్రీడీ ప్రింటింగ్ ఫర్ క్రాఫ్ట్' ప్రాజెక్టులో భాగంగా చేపట్టారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.



విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల సహకారంతో శిక్షణ కొనసాగుతోంది.

కార్యక్రమంలో ప్రధాన పరిశోధకురాలు, సహాయ ఆచార్యురాలు డాక్టర్ బి. కీర్తి ప్రియా, సహ పరిశోధకురాలు, సహ ఆచార్యురాలు డాక్టర్ వి. లీలారాణి, ప్రాజెక్టు సహాయకుడు పి.వి.కె.ఎస్. ప్రేమ్‌చంద్ వనరుల వ్యక్తులుగా పాల్గొన్నారు.

విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ప్రతినిధులు కె. రవికుమార్, వి.వి.ఎస్.ఎస్.ఎస్. కుమార్ కూడా విద్యార్థినులకు త్రీడీ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు.త్రీడీ రూపకల్పన, త్రీడీ ముద్రణ ద్వారా ఇంటిలో ఉపయోగించే చిన్నచిన్న వస్తువులను రూపొందించి తయారు చేసే విధానాన్ని విద్యార్థినులకు ప్రాయోగికంగా వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో విద్యా, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు బోండ్ల శేఖర్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి.

**•జోగి రమేష్ పై మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా ధ్వజం.**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 24:**

మాజీ మంత్రి జోగి రమేష్ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి అండ చూసుకొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పైకి రౌడీ మూకలతో వెళ్లి దాడికి పాల్పడి మంత్రి పదవి కొట్టేసినాడని, ఇప్పుడు తన పై వస్తున్న విమర్శలను తట్టుకోలేక దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నీతి వాక్యాలు పలకడం హాస్యాస్పదమని రాష్ట్ర కల్లుగీత కార్మికుల మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ధ్వజమెత్తారు. సోమవారంస్థానిక విలేకరుల సమావేశంలో నరసయ్య మాట్లాడుతూ మంత్రిగా ఉన్నప్పుడు జోగి రమేష్ మాట్లాడిన మాటలు, చేతలు, రాష్ట్ర



ప్రజలు ఎవ్వరు కూడా మరువలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులపై హీనమైన భాష మాట్లాడిన జోగి రమేష్, నేడు తన కుటుంబ సభ్యులపై రాష్ట్రవ్యాప్తంగా సమాచారం మాధ్యమాల్లో వస్తున్న విమర్శలను తట్టుకోలేక న్యాయము ధర్మము అంటూ నీతి వాక్యాలు వల్లించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగానే ఉందని వెంకట నరసయ్య అన్నారు. కొద్దిరోజులు కుల రాజకీయాలు చేసి బీసీ కార్డు ఉపయోగించి లబ్ధి పొందాలని చూసిన జోగి రమేష్, కులం కార్డు పనిచేయకపోవడంతో, తిరిగి తన కుటుంబ సభ్యులపై దాడి అని కొత్త కార్డు ప్లే చేస్తున్నారని, అన్నారు. నాకే కాదు, చంద్రబాబుకు కూడా కుటుంబం ఉందంటూ, తిరిగి తాడేపల్లి ప్యాలెస్ ఇచ్చిన స్క్రిప్టును ప్రెస్ ముందుకు వచ్చి చదవడం ద్వారా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. చట్టం తన పని తాను చేసుకు పోతుందని రాబోయే రోజుల్లో మరిన్ని కుంభకోణాల్లో జోగి రమేష్ పాత్ర పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని అంతవరకు వేచి చూడాలని జోగ్ రమేష్ కు సలహా ఇచ్చారు. కులం కార్డు ఉపయోగిస్తే, తమ సామాజిక వర్గంలో సానుభూతి వస్తుందని జోగి రమేష్ చేసే ప్రకటనలు వ్యర్థమని, గతంలో చేసిన తప్పులను ఒప్పుకొని బహిరంగంగా పశ్చాత్తాపం ప్రకటిస్తే, అప్పుడు ప్రజలు కొంతమేరకు విశ్వసించే అవకాశం ఉంటుందని సలహా ఇస్తూ, ఈ మేరకు జోగి రమేష్ చంద్రబాబునాయుడు కు బహిరంగ క్షమాపణ చెప్పాలని కొమరా డిమాండ్ చేశారు.

## డయల్ యువర్ డి.ఎం నేడు

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 24 ఆగస్టు**

సికింద్రాబాద్ న్యూస్ టుడే:-

టి.జి.ఎస్ ఆర్.టి.సి రాణిగంజ్ డిపో పరిధిలో తేదీ 25-08-2026 మంగళవారం నాడు డయల్ యువర్ డి.ఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాణిగంజ్ డిపో మేనేజర్ రవీందర్ గారు తెలిపారు రాణిగంజ్ డిపో పరిధిలో ఉన్న సర్వీసులపై అవగాహన మరియు కొత్త సర్వీసుల



పునరుద్ధరీకరణ ప్రయాణికులకు ఆర్.టి.సి వల్ల జరిగే ప్రయోజనాలు పెళ్లి మరియు శుభకార్యాలకు బస్సు బుక్ చేసుకోవడం కొరకు మరియు ప్రజలు వారి సమస్యలపై సూచనలు సలహాలు తెలియజేయాలని కోరారు ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు ఫోన్ నెంబర్ కు ఫోన్ 9959226147 చేయగలరని సూచించారు

## చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి





**అర్ధవీడు ఆగస్టు 24 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఆవరణలో చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు అటుకర మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, శాస్త్రీయ భావాలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించినప్పుడే శాస్త్రీయ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అందులో భాగంగానే చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులందరూ పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

మండల గౌరవ అధ్యక్షులు యం. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను తొలగించేందుకు విశేష కృషి చేస్తోందని కొనియాడారు.

మండల ప్రధాన కార్యదర్శి యం. కేసిరెడ్డి మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ నాలుగు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 27న పాఠశాల స్థాయి, సెప్టెంబర్ 11న మండల స్థాయి, సెప్టెంబర్ 27న జిల్లా స్థాయి, నవంబర్ 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని వెల్లడించారు.

కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎస్. మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు శివరాం, బ్రహ్మం, వెంకట రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి 44వ ఆరాధన మహోత్సవం

**దొనకొండ ఆగస్టు 24 జన సముద్రం**

మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో గొలగమూడి అవధూత భగవానుశ్రీ వెంకయ్య స్వామి వారి 44వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి స్వామివారి చిత్రపటమునకు ప్రత్యేక పూజలు నిర్వహించి పొంగలి మహా నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు కదం వెంకటేశ్వర్లు



ఇండ్ల శ్రీనివాస్ తిరువాయిపాటి రామానుజయ వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## వైద్య సహాయానికి తక్షణ స్పందన..!

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు24**

అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చింతలపూడి నగర పంచాయతీకి చెందిన మక్కిన ప్రమీల భర్త వెంకటేశ్వరరావు వైద్య ఖర్చులు భరించలేక శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆశ్రయించారు.

వారి పరిస్థితిని తెలుసుకున్న శాసనసభ్యులు వెంటనే స్పందించి, రూ.2,00,000/- (రెండు లక్షల రూపాయలు) విలువైన ఎూజ లెటర్‌ను అందించారు.

ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ, అత్యవసర సమయంలో తక్షణ సహాయం అందిస్తున్న శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మానవతా దృక్పథానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం చింతలపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు , చింతలపూడి మండల



జనసేన పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు , పోతునూరు సొసైటీ అధ్యక్షులు శీతల గాంధీ జనసేన నాయకులు నారపాము ఏసుబాబు పాల్గొన్నారు

ప్రజా సమస్యే తన సమస్యగా..

ప్రజల సంక్షేమమే తన లక్ష్యంగా..

ప్రతి ఆపదలో ప్రజలకు అండగా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమారు

## ఘనంగా కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలు



**•కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో వేడుకలు**

**మొగల్తూరు ఆగస్టు 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి, నరసాపురం నియోజకవర్గంలో పట్టున్న రాజకీయ నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలను మొగల్తూరు గాంధీబొమ్మ సెంటర్‌లో కొత్తపల్లి అభిమానులు, ఫాలోవర్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి కేక్ కట్ చేసి కొత్తపల్లి సుబ్బారాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, కొత్తపల్లి సుబ్బారాయుడు తనయుడు పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు సేవా కార్యక్రమాల్లో భాగంగా భోజనాలు ఏర్పాటు చేసారు. కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రజలకు అందించిన సేవలను అభిమానులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముక్కు పుల్లయ్య నాయుడు, కొత్తపల్లి భుజంగ రాయుడు, బర్రి ఏడుకొండలు, గుబ్బల నాగరాజు, బొల్లా చంటి, మామిడిశెట్టి సత్యనారాయణ, వర్ధన్నపు సుధాకర్ బాబు, పాల రాంబాబు, కైలా సుబ్బారావు, చిన్ని, గుడాల చింతన్న, దొంగ స్వామి, తిరుమాని రాంబాబు, బంధన మహాలక్ష్మిరావు, నిప్పులేటి తారక రామారావు, మెండి రాజేష్, మైలాబత్తుల రాంబాబు, బోనం నరసింహారావు, దేశం శెట్టి శ్రీనివాస్, లక్కు బాబి, అభిమానులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## TSERC చైర్మన్, సభ్యుల అభిప్రాయాలు

తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టూజు=జ) చైర్మన్ డా. జస్టిస్ దేవరాజు నాగార్జున మాట్లాడుతూ, టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ ఎగ్జిబిషన్--2026 ఎంతో వినూత్నమైన, ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమమని ప్రశంసించారు. విద్యుత్ రంగ చరిత్ర, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా అంశాలు, విద్యుత్ పంపిణీ వ్యవస్థపై విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించే విధంగా ఈ ప్రదర్శనను రూపొందించడం అభినందనీయమన్నారు.విద్యుత్ రంగంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు, సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న యువతకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు వచ్చిన విశేష స్పందనను దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్‌లో విద్యుత్ రంగ చరిత్ర, సాంకేతిక పరిణామాలను ప్రతిబింబించే శాశ్వత ప్రదర్శన కేంద్రం లేదా మ్యూజియం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.అదేవిధంగా రాష్ట్ర రాజధానికే పరిమితం కాకుండా జిల్లా కేంద్రాల్లో కూడా ఇలాంటి పవర్ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తే మరింత మంది విద్యార్థులు, ప్రజలు ప్రయోజనం పొందగలరని అభిప్రాయపడ్డారు.

# పామాయిల్ తోటల్లో నింగికెగుస్తున్న ప్రాణాలు కరెంట్ షాక్‌కు బలైపోతున్న కూలీల కుటుంబాలకు దిక్కెవరు?

**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ ఆగస్టు 24**

పచ్చటి పామాయిల్ తోటలు కష్టపడే కూలీల పాలిట మరణమృదంగం వాయిస్తున్నాయి. పొట్టకూటి కోసం తోటల్లోకి దిగుతున్న కూలీలు.. గెలలు కోస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు ఇనుప గడలు తగిలి ఊపిరి వదులుతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ఈ ప్రమాదాల్లో ఎందరో నిరుపేద కూలీల ప్రాణాలు గాల్లో కలసిపోతుంటే, వారిని నమ్ముకున్న కుటుంబాలు నడిరోడ్డుపై అనాథలుగా మారుతున్నాయి.

పామాయిల్ కూలీలకు

ఉచిత బీమా సౌకర్యం పామాయిల్ తోటల్లో పనిచేసే ప్రతి కూలీకి ప్రభుత్వం లేదా సంబంధిత సంక్షేమ బోర్డుల ద్వారా



రూ. 10 లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పించాలి.

భారీ నష్టపరిహారం విద్యుత్ షాక్‌తో మరణించిన కూలీల కుటుంబాలకు తక్షణమే రూ. 20 లక్షల ఆర్థిక సాయం అందించాలి.

రక్షణ పరికరాల పంపిణీ: ఇనుప గడలకు బదులుగా కరెంట్ షాక్ తగలని 'ఫైబర్ గడలను' సబ్సిడీపై లేదా ఉచితంగా అందజేయాలి.

లైన్ల మార్పు తోటల గుండా వెళ్లే ప్రమాదకరమైన విద్యుత్ లైన్లను, 11 కేవీ వైర్లను పైకి ఎత్తడం లేదా ప్లాస్టిక్ కోటింగ్ ఉన్న ఇన్సులేటెడ్ వైర్లుగా మార్చడం విద్యుత్ శాఖ తక్షణ బాధ్యతగా చేపట్టాలి.

ప్రభుత్వాలు ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు స్వస్తి చెప్పి, పామాయిల్ కూలీల ప్రాణాలకు రక్షణ కల్పించే ప్రత్యేక బీమా విధానాన్ని, సమగ్ర భద్రతా మార్గదర్శకాలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి.

# ఎల్ నినో పేరుతో రైతుల నోట్లో మట్టి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

ఎల్ నినో పేరుతో రైతుల నోట్లో మట్టికొడుతుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు పాలమూరు పంపులు, కేఎల్ఐ, జూరాల పంపులు నిరంతరాయంగా నడపాలనీ

కాంగ్రెస్ ప్రభుత్వం నోరు తెరవాలి .. లేకుంటే సర్కారు దుర్మార్గాన్ని ఎండగడతాంవరదలేకున్నా రోజుకు 5 వేల క్యూసెక్కుల నీళ్లు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుండి రీజనరేటెడ్ వాటర్ జూరాలకు వస్తాయినీళ్లు లేవని రైతులను పంటలు వేయకుండా ప్రభుత్వం భయపెట్టింది .. సర్కారు భయానికి సగం మంది రైతులు పంటలు సాగు కూడా చేయలేదనీ వెల్లడించారు పంటలు వేయొద్దు. పంటలు కొనొద్దు. బోనస్ ఇవ్వొద్దు అన్నట్లు ఎల్ నినో పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదనీ క్రిష్ణా నది మీద ఉన్న తొలి ప్రాజెక్టు జూరాల. దాని సామర్థ్యం కేవలం 6 టీఎంసీలు శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగులకు చేరిన వెంటనే ఏపీ పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుందన్నారు హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు పేరుతో శ్రీశైలం నిర్మించి, మద్రాసుకు తాగునీరు పేరుతో వెళ్లే దారిలో రైతులకు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అని పోతిరెడ్డిపాడును మొదలుపెట్టారువైఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత 11 వేల క్యూసెక్కులు తరలించే పోతిరెడ్డిపాడును అదనంగా మరో 44 వేల క్యూసెక్కులు తరలించేలా ఉమ్మడి రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. అదే సమయంలో 235 టీఎంసీల సామర్థ్యంగల రిజర్వాయర్లను నిర్మించారన్నారు ఈ రిజర్వాయర్లకు ఎలాంటి అనుమతులు, నీటి కేటాయింపులు లేకున్నా నిర్మించారు. అదే సమయంలో తెలంగాణలో కూడా ప్రాజెక్టులు చేపట్టాం అని చూయించేందుకు జూరాల మీద మొక్కుబడిగా పనులు చేపట్టారుశ్రీశైలం రిజర్వాయర్ మీద ఆధారపడ్డ ఎస్ఎల్ బీసీ ప్రాజెక్టును మూడు దశాబ్దాలుగా పెండింగ్ పెట్టారు. కేఎల్ఐ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2800 కోట్లు ఖర్చు పెట్టి పూర్తి చేయడం జరిగింది. దీనిని 200 పైచిలుకు రోజులు నడుపుకున్న 40 టీఎంసీలు కూడా వాడుకునే పరిస్థితి లేదనీ మండిపడ్డారు ఈ నేపథ్యంలోనే పాలమూరు



రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం రిజర్వాయర్ నుండి సాగునీరు ఎత్తిపోసుకునేలా కేసీఆర్ పూర్తిగా రాష్ట్ర నిధులతో నిర్మించారు. దీనిని అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వం, తెలంగాణ ఇంటిదొంగలు శతవిధాల కేసులు వేసి ప్రయత్నించారు. అన్ని అడ్డంకులు దాటుకుని కేసీఆర్ అన్ని అనుమతులు సాధించి నిర్మించారనీ గుర్తు చేశారు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.600 లేదా రూ.700 కోట్లు ఖర్చు పెడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పరిధిలోని రిజర్వాయర్లు నింపుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎల్నినో వచ్చినా పాలమూరు రైతాంగానికి సాగునీరు అందేది. భూగర్భజలం పెరిగేది.అందాల పోటీలు, మెస్సీతో ఫుట్ బాల్ కోసం పెట్టిన ఖర్చు దీనికి పెడితే రైతాంగానికి సాగునీరు అందేది. శ్రీశైలంలో 100 టీఎంసీల నీళ్లు ఉన్నప్పుడు కూడా పాలమూరు రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందించాం అని ప్రస్తుతం కూడా శ్రీశైలం రిజర్వాయర్లో 170 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. కేఎల్ఐ కాలువ చివరి వరకు సాగునీరు వెళ్లకపోవడం జిల్లా మంత్రుల అసమర్థతకు నిదర్శనం అని పేర్కొన్నారు రోజుకు సగటున ఏపీ ప్రభుత్వం 12 టీఎంసీల నీళ్లను ఏపీకి తరలిస్తున్నదనీ తెలంగాణ నీళ్లు ఎలా ఇవ్వొద్దు అని ఏపీ చీఫ్ సెక్రటరీ, ఇరిగేషన్ సెక్రటరీ ఆదిత్యానాథ్ దాస్ ను తీసుకువచ్చి తెలంగాణ ప్రభుత్వం సిగ్గులేకుండా ఉద్దేశపూర్వకంగా సలహాదారుగా పెట్టుకుందిఎన్నిసార్లు ఎత్తిచూపినా ఈ ప్రభుత్వానికి సోయి రావడం లేదు. ఆంధ్రా ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు జలయజ్ఞంలో భాగంగా వైఎస్ 840 అడుగుల వద్ద వెలుగోడు ప్రాజెక్టుకు టన్నెల్స్ నిర్మించారు. దీనికింద 53 టీఎంసీల సామర్థ్యం ఉన్న నల్లమల సాగర్ రిజర్వాయర్ ను నిర్మించారు. త్వరలో ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. శ్రీశైలంలో 854 అడుగుల దిగువకు నీళ్లు వెళ్తే 840 అడుగుల వద్ద షటర్ ఎత్తి సాగునీళ్లు ఎత్తుకెళ్తారువెలుగోడు ద్వారా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వ 9.2 డయామీటర్, 7.2 డయామీటర్ల వెడల్పుతో సొరంగాలని నిర్మించడం పూర్తి చేసిందనీ ధ్వజమెత్తారు అటవీ అనుమతులు, కేంద్ర జలవనరుల శాఖ అనుమతులు ఏవీ లేకుండా, అన్నీ పక్కన పెట్టి అక్కడ పనులు పూర్తి చేస్తున్నారనీ ఈ నీటి దోపిడీని అడ్డుకోకుండా జిల్లా మంత్రి సిగ్గూ ఎగ్గూ లేకుండా శ్రీశైలం డ్యామ్ వద్ద ధర్నా చేస్తానని చెబుతున్నాడు. చేతనైతే ఆంధ్రా నీటి దోపిడీ మీద కేఆర్ఎంబీ ముందుకు వెళ్లి కొట్లాడాలన్నారు ఏం ఆశించి తెలంగాణ రిజర్వాయర్లు, ఎత్తిపోతల పనులను పూర్తి చేయకుండా ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదికాంగ్రెస్ పార్టీలో ఎవరు ఉంటారో ? ఎవరు పోతారో ? వారి ఇష్టం. వాటితో ప్రజలకు, రైతులకు సంబంధం లేదనీ అన్నారు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో మంత్రులు లేరు. కొన్ని శాఖలకు దిక్కులేదు. సర్కారు నడుపుతున్నారా ? సర్కస్ నడుపుతున్నారా ?ప్రభుత్వంలో ఒకరి మీద ఒకరికి నియంత్రణ లేదు .. సాగర్ నిండినా సాగునీళ్లు ఇవ్వం అని మంత్రి చెప్పడం ఎంత చేతగానితనం. మీకు చేతకాదు అంటే చేతకాదు అని ప్రజలకు చెప్పాలనీ పేర్కొన్నారు ఆంధ్రా సాగునీటి దోపిడీని అడ్డుకోకుంటే అత్యంత దుర్మార్గమైన ప్రభుత్వంగా ఇది చరిత్రలో నిలిచిపోతుంది.ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధన్ రెడ్డి,గాదరి కిషోర్ కుమార్ ,బీ ఆర్ ఎస్ నేత అభిలాష్ రంగినేని పాల్గొన్నారు )

## ఫీజుల బకాయి-బీజేపీ లడాయి పేరుతో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ గారి ప్రకటన

- **ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డల ఉన్నత విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం గొంతు నులుముతోందనీ ఆరోపించారు**
- **విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అన్న సీఎం రేవంత్‌కు వారి ఉసురు తగలక తప్పదనీ**
- **రూ. 15,000 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించే వరకు పోరాటం ఆగదు**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు ఇచ్చారు**

తెలంగాణలో ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో సుమారు రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయి, 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయి. విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం 'ఫీజుల బకాయి – బీజేపీ లడాయి' పేరుతో మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలియజేస్తున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అనేది కేవలం నిధుల కేటాయింపు మాత్రమే కాదు, అది సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ బడుగు బలహీన వర్గాల బిడ్డల ఆత్మగౌరవ ప్రతీక. పేదరికం నుంచి బయటపడేందుకు ఉన్నత విద్యను ఆశ్రయించిన యువతకు ఈ కాంగ్రెస్ సర్కార్ తీవ్ర ద్రోహం చేస్తోంది. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కాలేజీలు సర్టిఫికెట్లు నిలిపివేయగా, చదువు పూర్తయిన పేద విద్యార్థులు చేతికందిన ఉద్యోగాలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. నిధుల లేమితో ప్రైవేట్ విద్యాసంస్థలు మూతపడుతుంటే, అధ్యాపకులు రోడ్డున పడుతుంటే ప్రభుత్వానికి కనీస బాధ్యత లేకుండా పోయిందనీ మండిపడ్డారు ఎన్నికల సమయంలో అశోక్ నగర్ రోడ్లలో రాహుల్ గాంధీ నిరుద్యోగులను, విద్యార్థులను కౌగిలించుకుని ఇచ్చిన బూటకపు హామీలను నమ్మి తెలంగాణ యువత మోసపోయింది. నాడు ఓట్లు దండుకున్న కాంగ్రెస్ నేతలు, నేడు న్యాయమైన హక్కుల కోసం ప్రశ్నిస్తే విద్యార్థులపై అర్ధరాత్రి దాడులు చేయించి లాఠీచార్జీలకు తెగబడుతున్నారు. అంతటితో ఆగకుండా, తమ సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన విద్యార్థులు, నిరుద్యోగులను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'క్రిమినల్ వేస్ట్' అంటూ హేయంగా సంబోధించడం ఆయన నియంతృత్వ పోకడలకు పరాకాష్ట. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన విద్యార్థి లోకాన్ని ఇంత దారుణంగా అవమానించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆ బిడ్డల ఉసురు తగలక తప్పదు. ఢిల్లీలో రాజ్యాంగం గురించి మాట్లాడే రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చి ఇక్కడి విద్యార్థుల అసలైన ఆక్రోశాన్ని వినాలని డిమాండ్ చేస్తున్నాననీ తెలిపారు ఉన్నత విద్యే కాకుండా పాఠశాలలు, గురుకులాల వ్యవస్థను సైతం కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా నిర్వీర్యం చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా పేద విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, ఎడ్యుకేషన్ కిట్లు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. మరోవైపు గురుకులాల్లో కలుషిత ఆహారంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా, రాగిజావ వంటి పౌష్టికాహార పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నా పట్టింపు లేదు. విద్యాశాఖను స్వయంగా తన దగ్గరే ఉంచుకుని విద్యావ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విద్యాశాఖ మంత్రి బాధ్యతల నుంచి వైదొలగాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ. 15,000 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలి, లేనిపక్షంలో విద్యార్థి లోకం పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందనీ తెలిపారు

# పవర్ ఎగ్జిబిషన్--2026ను సందర్శించిన తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్, సభ్యులు

హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026ను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) ఛైర్మన్ డా. జస్టిస్ దేవరాజు నాగార్జున, సభ్యులు రఘు కంచర్ల (టెక్నికల్), చెరుకూరి శ్రీనివాసరావు (ఫైనాన్స్) సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ తరపున డైరెక్టర్లు వి. శివాజీ, కృష్ణారెడ్డి, డాక్టర్ ఎన్. నరసింహులు, అలాగే మెట్రో జోన్, రంగారెడ్డి జోన్, మేడ్చల్ జోన్ ముఖ్య అధికారులు, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వారు ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.



తెలంగాణలో విద్యుత్ రంగం గత 120 సంవత్సరాలుగా సాధించిన ప్రగతి, విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, స్మార్ట్ గ్రిడ్‌లు, డిజిటల్ సేవలు, వినియోగదారులకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు వారిని ఆకట్టుకున్నాయి.విద్యుత్ పంపిణీ వ్యవస్థలో టీజీఎస్పీడీసీఎల్ చేపడుతున్న ఆధునికీకరణ కార్యక్రమాలు, నెట్‌వర్క్ బలోపేతం, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు అమలు చేస్తున్న వినూత్న చర్యలపై అధికారులు వారికి వివరించారు. విద్యార్థులు, యువత, ప్రజలకు విద్యుత్ రంగంపై సమగ్ర అవగాహన కల్పించే విధంగా ఎగ్జిబిషన్‌ను రూపొందించినందుకు వారు అభినందనలు తెలిపారు.ప్రజల్లో విద్యుత్ భద్రత, విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు, విద్యుత్ రంగంలో సాంకేతిక పురోగతి గురించి అవగాహన పెంపొందించడంలో ఇటువంటి ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.

## ఈనెల 26న జరుగనున్న బోయిన వారి వివాహ మహోత్సవ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగష్టు 24;**





ఈనెల 26వ తేదీన వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామ వాస్తవ్యులు, కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య, ఉశమ్మ ల ఏకైక కుమారుడు బోయిన రాజశేఖర్ వివాహం దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన పేర్ల శ్రీనివాసరావు ఏకైక కుమార్తె తో 26.8.2026 న రాత్రి 10.30ని.లకు వేద పండితులచే ముహూర్తం ఖరారు చేయబడింది. కావున బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తప్పక విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరుతున్నారు.

## ఎల్లంపేట వారి అద్భుత అన్నదానం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 24**





ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం గొబ్బిరి వారి పల్లె గ్రామం పంచాయతీ వాస్తవ్యులు ఎల్లంపేట జాస్మిన్ ఎల్లంపేట కావేరి ఎల్లంపేట యేసు రక్తం కుటుంబ సమేతంగా ఓబులవారిపల్లి మండలంలోని పెద్దవరంపాడు రెవెన్యూ గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు అద్భుత అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్నారు

## పలు కుటుంబలకు బత్తుల వెంకటలక్ష్మి పరామర్శ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 24/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని ఇనుగంటివారిపేట గ్రామంలో సత్యం శ్రీరామమూర్తి (రమేష్) సతీమణి మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి సోమవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే వెదుళ్లపల్లి గ్రామంలో బొల్లి వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరావు, మద్దాల ఏసు పాదం, కొండాటి వీర వెంకట సత్యనారాయణ, పద్మనాభని లక్ష్మీ మణికంఠ, రుద్రం నాగేశ్వరరావు, దార్ల వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై రెండు అర్జీలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 24/ జనసముద్రం న్యూస్ :**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి భూ సమస్యలపై రెండు అర్జీలు అందినట్లు ఎంపీడీవో ఎం భారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం చిన్న కొండెపూడి గ్రామానికి చెందిన పెంటపాటి పోశి వెంకట కృష్ణవేణి గతంలో కొనుగోలు చేసిన స్థలం విషయం పై తమకు రక్షణ కల్పించమని పోలీసు వారిని కోరుతూ అర్జీని ఇవ్వగా, రాపాక గ్రామానికి చెందిన కాండ్రు శివరామకృష్ణ సింగవరం గ్రామంలో తమకు గల స్థలం రీ సర్వే నందు తక్కువగా రావడం జరిగిందని దాన్ని సరిచేసి ఇవ్వాల్సిందని కోరుతూ అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు.

## విశాఖపట్నం నుంచి ఢిల్లీకి గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్?24.50 లక్షల విలువైన 48 కిలోల గంజాయి స్వాధీనం

విశాఖపట్నం నుంచి న్యూఢిల్లీకి అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి రవాణా చేస్తున్న ఒక అంతర్రాష్ట్ర ముఠా సభ్యుడిని ఆబిడ్ రోడ్డు పోలీసులతో కలిసి కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (ఖైరతాబాద్ జోన్) బృందం అరెస్ట్ చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని సిటీ కన్వెన్షన్ సెంటర్ వద్ద దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

**కేసు వివరాలు:**

నేరం నమోదు: ఆబిడ్ రోడ్ పోలీస్ స్టేషన్ (జతీ.చీశీ. 268/2026, ఖ/о. 8(ఎ), 20(ఎ)(ఱఱ)(జ), ావష 27ూ, 29 చీణూూ-ూ్చష)

అరెస్ట్ అయిన నిందితుడు:

దీజీజూ (గంజాయి రవాణాదారుడు)

**పరారీలో ఉన్న నిందితులు:**

బండియా (రైడర్/అమ్మకందారుడు, న్యూఢిల్లీ)

నౌషాద్ అలియాస్ సునీల్ (గంజాయి సరఫరాదారుడు, విశాఖపట్నం)

# రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## నరసాపురం తహసీల్దార్ నాగార్జున





నరసాపురం ఆగష్టు 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కు నరసాపురం మండల తహసీల్దార్ ఈ నాగార్జున కార్యాలయ సిబంది తో కలసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు చెప్పటాలని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిచారు.

# అభయాంజనేయుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,

రెంటచింతల మండలం, ఆగష్టు 24::

రెంటచింతల మండల పరిధిలోని పాలువాయి జంక్షన్ నందు కొలువుదీరిన శ్రీ ప్రసన్న అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షిక మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేకం, విశేష హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుకు వేదపండితులు, ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, వెలుపల ఉన్న స్వామి వారి భారీ విగ్రహానికి 12 నదులు నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించారు. వేదాశీర్వచనలతో ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, పాలువాయి సొసైటీ అధ్యక్షులు అల్లం బ్రహ్మారెడ్డి, సాగునీటి పంపిణీ సంఘాల కమిటీ ఛైర్మన్ పోట్ల నరసింహారావు, టీడీపీ నాయకులు హనిమిరెడ్డి, సర్వేశ్వరరెడ్డి, ప్రభురాజు, రామకృష్ణ, లింగా మాధవరావు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పికిల్ బాల్ పోటీల్లో భీమవరం బుల్స్ విజయం





భీమవరం ఆగష్టు 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ఈనెల 15వ నుంచి జరుగుతున్న పికిల్ బాల్ పోటీల్లో భీమవరం బుల్స్ విజయం సాధించింది. 8 జట్లుతో గోదావరి సెలెస్టియల్స్, అమరావతి ఫోనిక్స్, తిరుపతి టైగర్స్, నెల్లూరు నింజాస్, వైజాగ్ సీ హాక్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, భీమవరం బుల్స్, విజయవాడ సన్‌షైనర్స్ లీగ్ లో పోటీపడ్డాయి. రాయల్స్ ఆఫ్ రాయలసీమ పై భీమవరం బుల్స్ 13-15 తేడాతో విజయం సాధించారు. మేన్స్ డబుల్స్ లో పులపర్తి ప్రశాంత్, ముని అనంత్ మని అద్భుత కనబరిచి విజేతగా నిలిచారు. ప్రతిభ కనబరిచిన భీమవరం బుల్స్ జట్టును క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రశాంత్ యూత్ అభినందించారు.

# కీసరలో పాత బిడ్రాయి కి వెళ్లే దారి కబ్జా.





కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్.

ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

మేడ్చల్ జిల్లా, కీసర గ్రామంలో పాత బొడ్రాయికి వెళ్లే దారిని కొందరు వ్యక్తులు కబ్జా చేసారని మాజీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ అన్నారు.సర్వే నెంబర్ -329లో గల భూమి దారిలో పురాతనమైన శివాలయం, మరియు పోలాలకు వెళ్లే దారి సుమారు 15 ఫీట్ల నుండి 20 ఫీట్ల వరకు ఉందన్నారు. అట్టి భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి గోడ నిర్మించినట్టు చెప్పారు.అట్టి భూమిని కాపాడి కీసర గ్రామానికి అందించాలని మాజీ ఉపసర్పంచ్ తటాకం శర్మ కోరారు.మేడ్చల్ -మల్కాజ్గిరి కలెక్టర్ కి వినతి పత్రం అదించారు.

# రైతు బీమా కొనసాగింపుపై కలెక్టర్‌కు వినతి

## రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్, వరికిల కిషన్‌రావు



హనుమకొండ, ఆగస్టు 24 (జనసముద్రం)

రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రైతు బీమా పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని కోరుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ రైతు కుటుంబంలో ప్రధాన ఆధారమైన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినప్పుడు రైతు బీమా పథకం ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు.అయితే పథకం కొనసాగింపుపై రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.రైతు బీమా పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకుండా కొనసాగించాలని, ప్రభుత్వం చెల్లించాల్సిన బీమా ప్రీమియాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ నిరంతరాయంగా బీమా రక్షణ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న బీమా క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని కోరారు.బీమా సొమ్ము అందడంలో జాప్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు రైతుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం అధికారికంగా స్పష్టమైన ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతు బీమా పథకం రైతు కుటుంబాలకు కష్టకాలంలో రక్షణ కవచంగా నిలుస్తోందని, ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి రైతులకు భరోసా కల్పించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికిల కిషన్‌రావు, ఉపాధ్యక్షులు రామారావు, సుకినే సుధాకర్, సురావు బాబురావు, వాంకే రాజు, కోక్కు తిరుపతి, అంబిరి శీను, ఎర్రబెల్లి రవీందర్‌రావు, మాధవరావు, గుండ సత్యనారాయణ, నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళా సంఘ సమఖ్య సమావేశం





మొగల్తూరు ఆగస్టు 24 జనసముద్రం ప్రతినిధి

మొగల్తూరు మండలంలో డ్వాక్రా సంఘాలు మరింత అభివృద్ధి చెందేందుకు సంఘ సభ్యులు కలిసి కృషి చేయాలని మొగల్తూరు మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు వనమాల కనకదుర్గ అన్నారు. సోమవారం స్థానిక ఐకెపి కార్యాలయము నందు మండల మహిళా సమైక్య సంఘ సమావేశమునకు ఆమె అధ్యక్షత వహించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ద్వారా స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సహకారంతో జరుగుతున్న డ్వాక్రా సంఘాల అభివృద్ధికి డ్వాక్రా మహిళలు సంపూర్ణ సహకారం అందించి ముందుకు నడిపించాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామాలలో గ్రామ మహిళా సంఘ సభ్యులు సంఘ సమావేశాలు నెలవారి విధిగా నిర్వహించేలా చూడాలని సూచించారు. ప్రతి నెల డ్వాక్రా మహిళలు నెలవారి సమావేశాలు నిర్ణయించి సంఘాల యొక్క పనితీరు అభివృద్ధి దశలో నడిచే విధంగా చూడాలని ఆమె కోరారు. వెలుగు ఏపీఎం కే జ్యోతి రాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు వెలుగు కార్యాలయం పరిధి డాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అత్యధికంగా అందించి మొగల్తూరు మండల వెలుగు కార్యాలయం ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచిందని, జిల్లాలో 31 కోట్ల 23 లక్షలు రుణాలు అందించిన ఘనత మొగల్తూరు వెలుగు కార్యాలయమునకు దక్కిందని ఆమె గుర్తు చేశారు. డోక్రా మహిళలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యం లను ఆమె వివరించారు. డ్వాక్రా సంఘ మహిళలు, వి.వో.ఏ.లు, సీ.సీ.లు డ్వాక్రా మహిళల ఆర్థిక అభ్యున్నతికి తమ శక్తివంతంగా లేకుండా పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఎల్.సి.సి. మోహన్ సింగ్, మొగల్తూరు మండల మహిళా సమైక్య సంఘ ఉపాధ్యక్షురాలు కుక్కల నాగమణి, జాయింట్ సెక్రెటరీ బొడ్డు ఆదిలక్ష్మి, కోశాధికారి కత్తుల చంద్రావతి, వెలుగు కార్యాలయ సి.సి.లు కే సత్యనారాయణ, దంపన బోయిన విజయలక్ష్మి, మండల పరిధిలో గ్రామ సంఘ అధ్యక్షులు, మండల పరిధిలో వివోఏలు,

# పురాతన ఆలయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

## -టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి





జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా

ప్రతినిధి ఆగస్టు 24

మాచర్ల నియోజకవర్గ పరిధిలో పల్నాడు ప్రాచీన చరిత్రకు ఆనవాళ్లుగా విరాజిల్లుతున్న పురాతన ఆలయాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామ సివారులో కొలువుదీరిన స్వయంభూ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం స్థానికులతో గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వామి వారి ఆలయానికి రోడ్డు మార్గం ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు గౌతమ్ దృష్టికి తీసుకొచ్చారు. 800 ఏళ్ల ఘన చరిత్ర ఉన్న ఈ ఆలయం నల్లమల ఫారెస్ట్ లో ఉన్నందున, ఆటవిశాఖ అనుమతులు రోడ్డు నిర్మాణానికి అడ్డుగా మారాయని స్థానికులు వాపోయ్యారు. కనీసం గ్రావెల రోడ్డుకైనా అనుమతులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వినతులపై స్పందించిన గౌతమ్.. తప్పనిసరిగా ఆలయానికి పోవు రోడ్డు మార్గం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజి రెడ్డి, ముండ్లమూరి కోటయ్య, గంట కృష్ణమూర్తి, ముప్పాళ్ల శ్రీనివాసరావు, ముప్పాళ్ల బాలయ్య, రామారావు, నరసయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలి

## నాగార్జునసాగర్ ఏపీ ఆర్ జేసీ లో కార్యక్రమం విజయవంతం



జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 24

నాగార్జునసాగర్: ఆంధ్రప్రదేశ రేసిడెన్షియల్ జూనియర్ కళాశాల (ఏపీఆర్‌జేసీ), నాగార్జునసాగర్‌లో ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రాంగణంలో విస్తృత పరిశుభ్రతా కార్యక్రమం, ప్రతిజ్ఞా కార్యక్రమం మరియు పారిశుద్ధ్య సిబ్బందికి అభినందన కార్యక్రమం నిర్వహించారు.

కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ఎన్.ఎస్.ఎస్. యూనిట్‌తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు బాధ్యతాయుత వ్యర్థ నిర్వహణ పై ప్రతిజ్ఞ చేశారు. తరువాత పారిశుద్ధ్య సిబ్బందిని ప్రత్యేకంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాన్ని నెట్ జీరో లక్ష్యంలోని సా సా కార్యకలాపాల భాగంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల తగ్గింపు, పరిశుభ్రమైన క్యాంపస్ మరియు స్థిర జీవన విధానంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

తరువాత విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వేర్వేరు డస్ట్ బిన్‌లలో వేసి వ్యర్థ విభజన మరియు సరైన నిర్వహణపై అవగాహన కల్పించారు.

కళాశాల పరిశుభ్రతను నిరంతరం కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించి వారి సేవలను గుర్తించారు. విద్యార్థులు, సిబ్బంది మరియు పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతోనే పారిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన క్యాంపస్ సాధ్యమవుతుందని సూచించారు.

ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నెట్ జీరో లక్ష్య సాధన భాగంగా ఇలాంటి పర్యావరణ, పరిశుభ్రత మరియు అవగాహనా కార్యక్రమాలను ప్రతి నెలా నిర్వహిస్తామని. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను తన బాధ్యతగా భావించి కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు క్రియాశీలకంగా ఉండాలని ఆదేశించారు.

“పరిశుభ్రమైన క్యాంపస్ పచ్చని క్యాంపస్ నెట్ జీరో వైపు అడుగులు” అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్, బోధనా, బోధనేతర సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు

## స్వామివారి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలి: శ్వేతా శ్రీనివాస్



ఎల్కతుర్తి ఆగస్టు 24 (జనసముద్రం)

శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శ్రావణమాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోరగంటి శ్వేత శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకాలు, సామూహికఅర్చన కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పోరగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రావణమాసం సందర్భంగా శ్రీ పశుపతినాథ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అర్చకులు, ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, రత్నాకర్ రావు, లింగారావు, కుమారస్వామి, సుదర్శన్, దేవేందర్, రాకేష్, సుశీల, విజయ, స్రవంతి, అరుణ, ప్రత్యూష, భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారులు కటికర్ల నిర్మల, కీర్తిశేషులు రవీందర్, బండారి స్వప్న శేఖర్, గండికోట రోజా సత్యనారాయణ కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గూడు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ సనమోని సత్యం,ఉపసర్పంచ్ రవీంద్ర, పంచాయితీ సెక్రటరీ కాటమయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, నాయకులు వెంకట్ రెడ్డి, పర్వతాలు, వగ్గు మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఫరీద్, హీరా సింగ్, గ్రామస్తులు బండారి సత్తయ్య, చింతకింది కృష్ణయ్య, ఆమనగంటి నర్సింహ, బోడిగల రాంబాబు, ఆమనగంటి నరేందర్, కాటమోని రామకృష్ణ, దేరంగుల రాజు, కొండల్ రెడ్డి, రాఘవేందర్, దేవరశెట్టి మహేష్, నాజర్ తదితరులు పాల్గొన్నారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం ,ఆగష్టు 25,2026

# పశువేమల గ్రామంలో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 23;
తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పశువుల గ్రామంలో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పోచిమళ్ళ బాబు, దోసపాటి పెద్ద కాశయ్య , దోసపాటి నాగేశ్వరరావు , పండ్ల మల్లయ్య , టీడీపీ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
గ్రామాల అభ్యున్నతి, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.

# జీఓ నెం.3, 1/70 చట్టంపై అవగాహన సదస్సు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 24
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని చీడిపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో జీఓ నెం.3, 1/70 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గిరిజనుల హక్కులు, భూముల పరిరక్షణ, చట్టపరమైన రక్షణ, గిరిజన ప్రాంతాల్లో చట్టాల అమలు తదితర అంశాలపై సదస్సులో అవగాహన కల్పించారు. ఆదివాసీల హక్కులను కాపాడేందుకు 1/70 చట్టం ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నిర్వాహకులు సూచించారు. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా చట్టపరమైన నిబంధనలను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జీఓ నెం.3తో పాటు గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన



ఇతర చట్టాలు, నిబంధనలపై గ్రామస్థులకు వివరించారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం గ్రామస్థులు ఐక్యంగా ఉండాలని జేఏసీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు ఎస్. అశోక్‌లాల్, సోము నాయుడు, కొర్రు పోలయ్య, కాకర చిన్నారావు, కాకురు లోవదేవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంప్..



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు 24.
మండలంలోని చంద్రాలలో నూతన ఓటర్ల నమోదుకు స్పెషల్ క్యాంప్‌ను నిర్వహించారు. స్థానిక పోలింగ్ స్టేషన్‌లో వీఆర్వో సనకా భాస్కరరావు ఓటర్ల నుంచి నమోదుకు దరఖాస్తులను స్వీకరించారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు నూతన ఓటర్లకు ఎన్నికల కమీషన్ ఆహ్వానం పలుకుతుందని వీఆర్వో భాస్కరరావు తెలిపారు.

# కోటి కాంతుల నడుమ శ్రీ వేంకటేశ్వరుని ఊంజల్ సేవ..



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.24.
భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయ ప్రాంగణంలోని అద్దాల మండపంలో కోటి కాంతులను ప్రసరించే దీపాల నడుమ స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల్ సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# అక్టోబర్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండొచ్చు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 24
అల్లూరి జిల్లా కొయ్యూరు అసెంబ్లీ సమావేశాల నుంచి వచ్చిన సమాచారం బట్టి అక్టోబర్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండబోతున్నాయని స్పష్టంగా తెలుస్తుందని దానికి కేడర్ అంతా సన్నద్ధం కావాలని తోట దొరబాబు పిలుపునిచ్చారు. కొయ్యూరు. మంప సోమవారం 75.76.84 బూత్ లలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తోట దొరబాబు మాట్లాడుతూ నెలరోజుల వ్యవధిలోనే స్థానిక సంస్థల ఎన్నికల రాబోతున్నాయని, గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అడుగుల వేయాలన్నారు. కూటమి నేతలు గెలిచేందుకు చంద్రబాబు నాయుడు గారు, నరేంద్ర మోడీ గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన చేతులో ఆయుధాలు పెట్టారని వాటిని ఉపయోగించుకునే విధానంలోనే మన గెలుపు ఆధారపడి ఉంటుందన్నారు. వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు పెన్షన్ పెంచిస్తున్నామని చెప్పారు. పట్టా ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ . 20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టిసి బస్సు ప్రయాణం ఉచితంగాను ట్రైకా రుణాలు ఇస్తున్నామని ఈ విషయాన్ని మనం ప్రజల్లోకి చేరవేయడంలో విజయం సాధించాలన్నారు. శతశాతం విజయం సాధించే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో కొయ్యూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడిబోయిన సత్యబాబు. కో క్లస్టర్ పాడి వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# ఓటర్లు ధవపత్రాల సమర్పణ.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.24.
మండలంలోని శేరీ కల్వపూడి, గుడ్లవల్లేరు గ్రామంలో అనామలీస్ హియరింగ్ కార్యక్రమాన్ని మండల ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వివరాలను స్వీకరించారు.అలాగే




పెరోలిసిస్ పేషెంట్‌కు సంబంధించిన అంశాన్ని కూడా పరిశీలించి, అవసరమైన వివరాలను నమోదు చేశారు. అనామలీస్ హియరింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఇమ్రాన్ గారు తెలిపారు.

# నూకరాజు కుటుంబ ఘటన పై సమగ్ర విచారణ జరపాలని... బీజేపీ నేతలు అర్బన్ సీఐ మహమ్మద్ నజీర్ బేగ్ కు వినతి పత్రం అందజేత

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 24:
నూకరాజు కుటుంబానికి సంబంధించిన విషాదకరమైన మరణం/సంఘటనపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ మాచర్ల టౌన్ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ మాచర్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఆగష్టు 24న సమర్పించిన వినతి పత్రంలో నుకరాజు కుటుంబానికి ఎదురైన ఘటనపై పలు అనుమానాలు, ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సాధిక్ ఖాన్ అనే వ్యక్తికి సంబంధించినదిగా చెబుతున్న ఆర్థిక మోసం, బ్లాక్‌మెయిల్, ఆర్థిక వేధింపులు, బెదిరింపులు, మత మార్పిడికి ఒత్తిడి వంటి ఆరోపణలపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరారు. ఈ ఆరోపణల నేపథ్యంలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల్లో ఆందోళన



నెలకొన్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఘటన వెనుక ఏదైనా విస్తృతమైన నేరపూరిత కుట్ర లేదా ఇతర వ్యక్తులు, బాహ్య శక్తుల ప్రమేయం ఉందా అనే కోణంలోనూ విచారణ జరపాలని క్రాంతి కుమార్ కోరారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత నిందితులతో పాటు వారికి సహకరించిన వారిపై కూడా చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన రక్షణ కల్పించడంతో పాటు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఈ వ్యవహారంపై రాష్ట్ర డీజీపీ, హోం మంత్రికి కూడా ఫిర్యాదు చేసి సమగ్ర విచారణకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకత్వం తరఫున విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని క్రాంతి కుమార్ కోరారు. బిజెపి సీనియర్ నాయకులు బొగ్గవరపు మస్తాన్ రావు, పోకూరి కాశీపతి, టౌన్ ప్రధాన కార్యదర్శి యేచూరి సురేష్, ట్రెజరర్ గోపవరపు చెన్నకేశవ, ఉపాధ్యక్షులు రమావత్ శివ కోటయ్య నాయక్, వరకవి నాగరాజు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బైరం రాజశేఖర్, పసుమర్తి అభిషేక్ తదితరులు ఉన్నారు

# 12 వార్డులో రూ. 25 లక్షలతో సిసి రోడ్డు పనులు

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.ఇందులోభాగంగామున్సిపాలిటీ 12 వ వార్డులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ పరిశీలించారు.
మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్, స్థానిక నాయకులు రాజు, వెంకటేష్లతో కలిసి చైర్మన్ పత్యా నాయక్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? పనులు ఏ మేరకు పూర్తయ్యాయి? అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి



పనులను నాణ్యతతో చేపట్టడం తమ ప్రధాన బాధ్యత అని అన్నారు. రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎలాంటి జాప్యం లేకుండా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డిని కోరారు.
వినాయక చవితి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలివినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకుని రోడ్డు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ సూచించారు. పండుగ సమయంలో ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.
మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వార్డు ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.కౌన్సిలర్ నాగిళ్ల జగన్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్ మాట్లాడుతూ.. వార్డులో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ పాలకవర్గానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి కొడాలి నాని పరామర్శ...





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.24.
మండలంలో వైఎస్సార్ సీపీకి చెందిన నాయకుల కుటుంబాలను మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) పరామర్శించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పార్టీ నాయకులను వారి స్వగహాలలో కలిసి, యోగక్షేమాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వైయస్సార్ సిపి నాయకులు అబ్దుల్ సత్తార్ కొంత కాలంగా లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గుడ్లవల్లేరులోని సత్తార్ గహానికి విచ్చేసిన మాజీ మంత్రి కొడాలి నాని ఆయనను పరామర్శించారు. సత్తార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కూరాడ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కాపు నాయకులు చిలంకుర్తి రాంప్రసాద్‌కు విజయవాడ హృదాలయంలో గుండె శస్త్ర చికిత్స చేశారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన రాంప్రసాద్ ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొడాలి నాని కుటుంబ సభ్యులను కలిసి రాంప్రసాద్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని చికిత్సకు సంబంధించి తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన కొడాలి నాని అధైర్యపడకూడదని ధైర్యంగా ఉండాలని సూచించారు. పెంజెంద్ర గ్రామ వైయస్ఆర్ సిపి నాయకులు బలుసు జితేంద్ర మాతమూర్తి బలుసు క్రాంతి కుమారి(72) ఇటీవల తుదిశ్వాస విడిచారు. గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన కొడాలి నాని క్రాంతికుమారి చిత్రపటానికి ఘన నివాళులర్పించి, జితేంద్ర కుటుంబాన్ని కలిసి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సత్యభూషణ్, గుత్తా నాని, తోట సాయి, గుదే రవి, మిరియాల బాబు రాజేంద్రప్రసాద్,యార్లగడ్డ మహేష్, కుంచపర్తి సాయి, పెద్దులు, శాయన దుర్గాప్రసాద్, ఫర్నిచర్ పార్క్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కజ్జం సైదయ్య ఆధ్వర్యంలో.. 10వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 24:
మాచర్ల పట్టణంలోని పదో వార్డు నందు మాచర్ల శాసనసభ్యులు, మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి




ప్రధాత జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మరియు మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య ఆధ్వర్యంలో రెండేళ్ల పాలన కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వార్డు ఇంచార్జ్ షేక్ జానీ భాష, వార్డు నాయకులు వేముల మంగమ్మ చల్లా నాగమణి, మల్లెల శివ, బత్తుల చెన్నకేశవులు, మంజుల చెన్నయ్య, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, సుధాకర్, యూనిట్ ఇంచార్జ్ కేతావత్ శంకర్ నాయక్ మరియు వార్డులోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

అర్ధవీడు ఆగస్టు 24 (జన సముద్రం న్యూస్)
అర్ధవీడు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఆవరణలో చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు అటుకర మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, శాస్త్రీయ భావాలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించినప్పుడే శాస్త్రీయ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అందులో భాగంగానే చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులందరూ పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.మండల గౌరవ అధ్యక్షులు యం. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను తొలగించేందుకు విశేష కృషి చేస్తోందని కొనియాడారు. మండల ప్రధాన కార్యదర్శి యం. కేసిరెడ్డి మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ నాలుగు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 27న పాఠశాల స్థాయి, సెప్టెంబర్ 11న మండల స్థాయి, సెప్టెంబర్ 27న జిల్లా స్థాయి, నవంబర్ 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర



స్థాయి పోటీలు జరుగుతాయని వెల్లడించారు.
కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎస్. మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు శివరాం, బ్రహ్మం, వెంకట రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యంతో రక్షణ : సీఐ సోమేశ్వరరావు





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.24.**

జన చైతన్యంతో రక్షణ కల్పించటమే ధ్యేయమని గుడివాడ రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ శ్రీనివాసరరావు అన్నారు. జన చైతన్య కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు గుడివాడ డీఎస్పీ పి.శ్రీనివాస్ ఉత్తర్వులు మేరకు సీఐ సోమేశ్వరరావు సోమవారం మండలంలోని అంగలూరు బాలికోన్నత పాఠశాలలోని సుమారు 350 మంది విద్యార్థినులకు అవగహన సదస్సును నిర్వహించారు. రహదారి భద్రత, మహిళల భద్రత, బాలలపై జరిగే నేరాల నిర్మూలనపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తకోటి...





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.24.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు బారులు తీరి పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు.

# వెంకయ్య స్వామికి ఎమ్మెల్యే సోమిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు.



ఫైల్ నెంబర్ 1ముత్తుకూరు

**నెల్లూరు, ఆగస్టు 24, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచల మండలం గొలగమూడి గ్రామ ఆరాధ్య దైవం భగవాన్ వెంకయ్య స్వామికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సోమవారం అందజేశారు. వెంకయ్య స్వామి ఆశ్రమంలో జరుగుతున్న 44వ ఆరాధన మహోత్సవాలకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు హాజరై సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాల సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే సోమిరెడ్డి దంపతులకు సాంప్రదాయంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలు కల్పించారు. రథోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతి సంవత్సరం 12 లక్షల మంది భక్తులకు అన్నదానం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. స్వామి ఆశ్రమం విశేషంగా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు కళ్యాణ మండపం తో పాటు వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారని సోమిరెడ్డి పేర్కొన్నారు. స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలదంకి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాంబ్లింగ్ స్థావరంపై ఆకస్మిక దాడి నలుగురు అరెస్ట్

**నెల్లూరు, ఆగస్టు 24, జనం సముద్రం సముద్రం ప్రతినిధి.**

నెల్లూరు జిల్లాలో పేకాట, గ్యాంబ్లింగ్ తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజితా వెజెండ్ల, ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.
జలదంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని జలదంకి గ్రామంలో గ్యాంబ్లింగ్ స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,070/- నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.
జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా పేకాట, మట్కా, గ్యాంబ్లింగ్, కోడిపందేలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా



పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే డయల్-112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 93929 03413కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడిలో జలదంకి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పలు కుటుంబలకు జక్కంపూడి పరామర్శ

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 24/ జనసముద్రం న్యూస్**

స్థానిక మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఇటీవల మృతి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మునికూడలి, వెదుళ్లపల్లి, ముగ్గళ్ళ, రాపాక, సీతానగరం, చిన్నకొండేపూడి, కూనవరం గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలకు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చలమల్ల సుజిరాజు, వైస్



ఎంపీపీ రాజు, పెదపాటి రమేష్ బాబు (డాక్టర్ బాబు),కవల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ గ్రామాలలో మూడు రోజుల పాటు విద్యుత్ నిలిపివేత

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 24/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని బొబ్బిలంక, ములకలంక, జాలిముడి, కాటవరం, మునికూడలి, రాజంపేట, వెదుళ్లపల్లి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి పనుల కారణంగా విద్యుత్ సరఫరాను నేటి నుండి గురువారం వరకు మూడు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్. శామ్యూల్ తెలిపారు. కావున గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలి కోరారు.

# సినిమా హీరోలకు దీటుగా కొత్తపల్లి సుబ్బారాయుడికి ప్రజల్లో ఫాలోయింగ్




**-నరసాపురం లో ఘనంగా సుబ్బారాయుడు పుట్టినరోజు వేడుకలు**
**-రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు**





**నరసాపురం ఆగష్టు 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడికి ప్రజల్లో ఉన్న అభిమానం మరోసారి వెల్లివిరిసింది. ఆయన పుట్టినరోజు సందర్భంగా నరసాపురం కొత్తపల్లి సుబ్బారాయుడు నివాసం లో అభిమానులు, జనసేన కార్యకర్తలు, యువత, కాలేజీ విద్యార్థులు పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. సినిమా హీరోలకు ఏమాత్రం తగ్గని రీతిలో సుబ్బారాయుడికి ప్రజల్లో ఫాలోయింగ్ కనిపించింది. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు సైతం ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో కలిసి సుబ్బారాయుడు ఆత్మీయంగా ఫొటోలు దిగారు.
సుబ్బారాయుడిని కలిసేందుకు వచ్చిన అభిమానులతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలపడం ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. అభిమానులు, విద్యార్థులు భారీగా తరలిరావడంతో పుట్టినరోజు వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. పుట్టినరోజు సందర్భంగా సుబ్బారాయుడు అనుచరులకు, అభిమానులకు వివిధ రకాల వంటకాలు తో భోజనాలు ఏర్పాట్లు చేశారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు





**నెల్లూరు, ఆగస్టు 24 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్‌పత్రికా ప్రకటనపిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**

నెల్లూరు, ఆగస్టు 24 : ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో విజయకుమార్, వివిధ శాఖల అధికారులు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, నెల్లూరు వారిచే జారీ. కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో విజయకుమార్, వివిధ శాఖల అధికారులు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి- ఏఐడిఎస్ పై అవగాహన సదస్సు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 24/ జనసముద్రం న్యూస్ :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ పి. కోమల, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ ఎన్. వసుంధరల ఆదేశాల మేరకు, సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వి. భవాని ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో హెచ్ఐవి - ఏఐడిఎస్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సీతానగరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ హైస్కూల్, రఘుదేవపురం జెడ్పీ హైస్కూల్, బొబ్బిలంక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ అసురక్షిత శృంగారం, కలుషితమైన



సూదులు, సిరంజీలు వాడటం మరియు ఎయిడ్స్ బాధితురాలైన తల్లి నుండి బిడ్డకు ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉంటూ, సమాజంలో ఇతరులకు కూడా చైతన్యం తీసుకరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ ఓ ఆర్ డబ్ల్యులు పి.



సోమరాజు, వి. క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ బి ఎస్ వి రామ్ కుమార్, హెచ్ఎంలు ఎం. వీరభద్రరావు, ఎమ్. శ్యామలా దేవి, ఎంపిహెచ్ఈఓ వై.ఎస్. రాయుడు, పిహెచ్ఎన్ కే. ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్ కే. సుధాకర్, ఎం ఎల్ హెచ్ పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం.పలు అభివృద్ధి పనులకు ఆమోదం.

## అన్నప్రాసనకు టిక్కెట్టు ధర రూ.500.. అనివేటి మండపంలో ఉచితం.



ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 24 ద్వారకాతిరుమల ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం జరిగింది. దేవస్థానం అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త యస్.వి.సుధాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలయ ఈవో వి త్రినాధరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు హాజరై ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
1.భక్తుల సౌకర్యార్థం అన్నప్రాసన, అక్షరాభ్యాస వేడుకల రుసుమును రూ.500గా నిర్ణయించారు. లభ్యతను బట్టి శ్రీవారి తూర్పు వైపున గల అనివేటి మండపంలో ఉచితంగా నిర్వహించుకోవడానికి ఆమోదం తెలిపారు.



2.తిరు కల్యాణ మహోత్సవం సందర్భంగా తాత్కాలిక విద్యుత్ అలంకరణ పనులకు వచ్చిన తక్కువ టెండర్‌ను ఖరారు చేశారు.
3.కొండపైకి వెళ్లే ప్రధాన టోల్ గేట్ కూడలి వద్ద శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి వారి సిమెంట్ విగ్రహ ఏర్పాటుకు ఆమోదం.
4.శ్రీ ధర్మ అప్పారాయ నిలయంపై 2, 3వ అంతస్తుల నిర్మాణ నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ లోడ్ కు అనుగుణంగా 630 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్లు,ఓఎల్టిసి ప్యానెల్స్ ఏర్పాటుకు ఆమోదం.
5.కొండపై తూర్పు వైపు అనివేటి మండపం ఫేజ్ ఉత్తరం వైపు మరియు ఫేజ్-2 ఉత్తర, దక్షిణ వైపుల ఆర్నమెంటల్ బ్రిక్ వర్క్, ఎంఎస్ బారికేడింగ్ గ్రిల్స్ ఏర్పాటుకు టెండర్ల ఆమోదం.
6.కేశఖండనశాల ఎదురుగా పాత స్టోన్ పీచింగ్ డ్రైన్ స్థానంలో నూతన సీసీ డ్రైన్ నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని నిర్ణయం
7.మాధవ కల్యాణ మండపంలోని 4 మండపాలు, 4 కిచెన్ & డైనింగ్ హాల్స్ లో స్పెషల్ రిపేర్స్ కు ఆమోదం
8.దొరసానిపాడు గ్రామంలోని స్వామివారి వ్యవసాయ భూమి లీజు హక్కుల బహిరంగ వేలంలో వచ్చిన హెచ్చు పాటలకు ఆమోదం
9.జులై 2026 నెల ఆదాయ-వ్యయ నివేదికలకు ఆమోదంఅలాగే భక్తులకు కల్పిస్తున్న వసతులు, భద్రతా చర్యలు మరియు జరుగుతున్న అభివృద్ధి పనులను కూలంకషంగా సమీక్షించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ధర్మకర్తలు చింతమనేని హనుమంత రావు, యలమాటి శ్రీనివాసరావు, చలువాది శివ కృష్ణ బ్రహ్మయ్య, పల్లి శ్రీనివాసరెడ్డి, ఆల్టి సత్యనారాయణ, కాకి సురేష్ కుమార్, హోట వీరభద్రరావు, కింతాడ కళావతి, కడియం సత్యవతి, చిరుగూరి సుశీల, కసిరెడ్డి మధులత, ప్రధాన అర్చకులు మరియు ఎక్స్ అఫీషియో సభ్యులు పి.వి.ఎస్.ఆర్.జె. ఆచార్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా ముప్పరాజు శ్రీనివాస రావు, తాండ్ర సందీప్, గడ్డమణుగు రవికుమార్ పాల్గొన్నారు.

# సాదిక్ ఖాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి: బిజెపి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 24**
**ద్వారకాతిరుమల ప్రతినిధి**

కాకినాడలో ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సాదిక్ ఖాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండల బీజేపీ అధ్యక్షులు చిలకా వీరాస్వామి ఆధ్వర్యంలో సోమవారం ద్వారకా తిరుమల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూ యువతులను మోసం చేసి, బ్లాక్ మెయిల్ కు పాల్పడి మతమార్పిడికి ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తక్షణమే స్పందించి, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాకినాడలో నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మంగతాయారు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు పత్రం అందజేస్తున్న బీజేపీ మండల అధ్యక్షులు చిలకా వీరాస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంగతాయారు తదితరులు**

# ద్వారకా తిరుమలలో ఉచిత ఆర్థోపెడిక్ శిబిరం.
## అమెరికా వైద్యుల చేతుల మీదుగా 54 మందికి పరీక్షలు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 24**
**ద్వారకాతిరుమల ప్రతినిధి**

ద్వారకాతిరుమల విర్డ్ హాస్పిటల్ లో సోమవారం ఉచిత ఆర్థోపెడిక్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.అమెరికా నుండి విచ్చేసిన ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనాథ్ కామినేని మరియు వారి బృందం ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. మోచేయి, భుజానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన సేవలు అందించారు.ఈ శిబిరంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన 54 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. వారిలో నొప్పులు తీవ్రంగా ఉన్న 18 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి, సూచనలు చేశారు.విదేశాల నుండి వచ్చి స్థానిక ప్రజలకు ఉచితంగా సేవలు అందించిన డాక్టర్ శ్రీనాథ్ బృందానికి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ ఎస్.వి.సుధాకర్, ట్రస్ట్ సభ్యులు



వి.నారాయణ మూర్తి, ఎస్.వి.ఎన్.ఎన్.నివృత్ రావు, ఈవో త్రినాధ్ రావు పాల్గొన్నారు. హాస్పిటల్ వైద్యులు డా.భవ్యచంద్ మన్నే, డా.శ్రీనివాస్ కంభంపాటి, డా.పి.వి.నాగేంద్ర బాబు, డా.బాలాజీ, డా.సింధు, డా.రమ్య, డా.మహిత తదితరులు శిబిర నిర్వహణలో పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram